నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 21, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


# తస్మాత్ జాగ్రత్త ..?



## ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం అటకెక్కుతుంది..

- ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ కరువు
- నిరంతర తనిఖీలు లేక విచ్చలవిడిగా కల్తీలు
- రోడ్లపైకి విడిచే రసాయనాల పొగతో ప్రజలకు అస్వస్థత

16లో...



# చింతపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

- ద్విచక్రవాహన్ని ఢీ కొట్టిన కారు
- ఐదుగురు మృతి, ఇద్దరికి గాయాలు

చింతపల్లి ,ప్రభాతవార్త : ద్విచక్రవాహన్ని కారు ఢీ కొట్టడంతో ఐదుగురు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అక్కంపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు తన కుమారునితో కలిసి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో కుర్రంపల్లి నుండి కొండమల్లేపల్లి వైపు వెళుతున్న కారు నాసర్లపల్లి గ్రామం వద్ద అదుపుతప్పి ద్విచక్రవాహన్ని ఢీ కొట్టింది.

2 లో..



# ఆర్టీసీ బస్సు బోల్తా..

## ఇద్దరు మృతి

అడ్డగూడూరు 20 ప్రభాతవార్త


అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు బోల్తా పడి ఇద్దరు ప్రయాణికులు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు జగద్గిరిగుట్టకు వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డు ప్రక్కన గుంతలో బోల్తా పడింది. దీంతో చుక్క యాకమ్మ(55), కొండ రాములు(60) అనే ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. గాయపడ్డ మరికొంత మంది ప్రయాణికులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతులకు న్యాయం చేయాలని మృతుల బంధువులు రోడ్డుపై బైఠాయించారు.

# ఓ చేతిల పోస్టింగ్‌లు .. మరో చేతిల డిప్యూటేషన్‌లు

గుండాల, ప్రభాతవార్త : ఒక చేతిలో పోస్టింగ్‌లు ఇస్తూ మరో చేతిలో డిప్యూటేషన్‌లపై రెవెన్యూ శాఖలోని కీలక అధికారులను తీసుకుంటుండడంతో గుండాల రెవెన్యూ శాఖలో ప్రజా సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం ఒకవైపు ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలు నిజమైన పేదలు దరికి చేరాలంటే రెవెన్యూ శాఖలో కీలకంగా విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు మెండుగా ఉన్నాయి.

**కీలక పోస్టులన్నీ ఖాళీలే**

**గుండాల రెవెన్యూ శాఖలలో పేరుకుపోతున్న ప్రజాసమస్యలు**



2 లో..




# షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు ?

- అక్టోబర్ 3న రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల సంఘం
- 3 రోజుల పాటు వరుస సమావేశాలు
- ప్రచారం మరింత ముమ్మరం చేయనున్న రాజకీయ

ప్రభాతవార్త సూర్యాపేట : జమిలీ ఎన్నికలు జరుగుతాయని చేసిన ప్రచారం వాస్తవదూరమనేది ప్రస్తుత రాజకీయ పరిస్థితలును చూస్తే అర్థమవుతుంది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని కొద్ది రోజులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బిజెపి సమావేశాల్లో పాత్రికేయుల సమావేశాల్లో స్పష్టం చేశారు. జమిలీ ఎన్నికల ప్రస్తావన బిజెపి జాతీయ అధిష్టానం తీసుకొచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 3న రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారమే రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరుగుతాయని రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైంది. అదే విధంగా కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యుడు మాజీ మంత్రి, మాజీ టిపిసిసి అధ్యక్షుడు , నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా షెడ్యూల్ ప్రకారమే రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగుతాయనిబుధవారం స్పష్టం చేశారు.

2 లో..

## వేలిముద్ర వేయాల్సిందే..

- రేషన్‌కు ఈ-కెవైసికి సర్కార్ ఆదేశం
- ఈ-పాస్ యంత్రంతో కుటుంబ సభ్యుల వేలిముద్రల అప్‌డేట్

16 లో..

## అదరహో నేతన్న ప్రతిభ

- ఉత్తమ చేతనే కార్మికుడిగా గుర్తింపు
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు

9 లో..

## రైతు నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

16 లో..

# షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు ?

మొదటి పేజీ తరువాయి

నేటి నుంచిప్రచారం ముమ్మరం చేస్తామని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తామని ఉత్తమ్ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అమలు సాధ్యపడదన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కాకముందే 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టసభల్లో ఎలా సాధ్యపడుతుందని ఉత్తమ్ ప్రశ్నించారు. 2026 తరువాతే ఈ బిల్లు అమలు జరగనున్నట్లు పేర్కొంటున్నారు. రాజకీయ పరిస్థితులు గమనిస్తుంటే జమిలీ ఎన్నికలు జరిగే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఎన్నికల ప్రచార వేడి పెరగనుంది. వారం రోజుల్లో సెంట్రల్ కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించనుంది. ఈ మేరకు కమిటీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టికెట్ల ఖరారుపై స్పష్టత ఇచ్చారు. బిజెపి కూడా వారం రోజుల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్ల వివరాలను ప్రకించనుంది. ఈ నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణలో భాగంగా అక్టోబర్ 3న కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు రాష్టానికి రానున్నారు. వరుసగా మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తారు. అక్టోబర్ 5 తరువాత రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు రాజకీయ పక్షాలు భావిస్తున్నాయి. ఎన్నికలు ఆలస్యమవుతాయని అధికార బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నప్పటికీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికీ రాష్ట్ర బిజెపి, కాంగ్రెస్ నాయకులు మాత్రం షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేస్తున్నారు. రాష్టానికి వచ్చే కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు అధికారులు, రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. కలెక్టర్లు, ఎస్‌పిలు దర్యాప్తు సంస్థలతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, మిజోరం, రాష్టాల్లో కేంద్ర ఎన్నికల సంఘ బృందం పర్యటన ముగిసింది. తెలంగా ణ రాష్ట్రంలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు పర్యటిస్తారు. అనంతరం ఎప్పుడైన నోటిఫికేషన్ రావచ్చని అంటున్నారు. 2018 శాసనసభ ఎన్నికల షెడ్యూల్‌ను అక్టోబర్ 6న ప్రకటించారు. డిసెంబర్ 7న రాష్ట్రంలోని 119 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరిగింది. డిసెంబర్ 11న ఫలితాలు ప్రకటించారు. జరగబోయే ఎన్నికలు ఎన్ని దశల్లో నిర్వహిస్తారనేది నోటిఫికేషన్ విడుదల తర్వాతే స్పష్టత రానుంది. జిల్లా స్థాయిల్లో అధికారులు మాత్రం ఓటర్ల నమోదు, ఈవిఎం పనితీరు, చెక్కు ఓటర్లు, కొత్త ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాలు బిజీబిజీగా ఉన్నారు. ఈ నెల 19న కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తు స్వీకరణ ముగిసింది. గ్రామాల్లో విచారణ జరిపి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు అవకాశం కల్పిస్తారు. అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. గత కొద్ది రోజులుగా కలెక్టర్లు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, సిబ్బంది ఓటర్ల నమోదు, మార్పులు , చేర్పులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఓటర్ల తుదిజాబితా రూపొందించడం తదితర పనుల్లో మునిగి తేలుతున్నారు. అక్టోబర్ 4న తుది జాబితా విడుదలకు చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల బృందం అక్టోబర్ 3న రాష్ట్ర పర్యటనకు వచ్చి జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలతో సమావేశమై అభిప్రాయ సేకరణ చేస్తుంది. ఎన్నికల్లో ధనం, మద్యం, ఇతర ప్రలోభాలు అక్రమాల నిర్మూలనకై తీసుకోవాల్సిన చర్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దర్యాప్తు సంస్థలతో చర్చించి సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 4న రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లతో సమావేశమై క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించనున్నారు. అక్టోబర్ 5న స్వీప్ కార్యక్రమ అమలు తీరుతెన్నులనుసిఈసి బృందం పరిశీలించనుంది. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు జిల్లా కేంద్రాల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దివ్యాంగులు, యువ ఓటర్లతో వారు మాట్లాడుతారు. రాష్ట్ర ప్రచారకర్తలైన సినీరంగ క్రీడా సెలబ్రెటీలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో పరిపాలన, పోలీసుశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక ఎన్నికల ప్రచార హోరును రాజకీయ పార్టీలు ముమ్మరం చేయనున్నాయి. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులు ఖరారుకై ఎదురుచూస్తున్నారు. ప్రకటించగానే ప్రచారం ముమ్మరం చేయనున్నారు.

# ఓ చేతిలో పోస్టింగ్‌లు మరో చేతిలో డిప్యూటేషన్‌లు

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా ప్రభుత్వం అమలు చేసే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహలక్ష్మి, ధరణిపోర్టల్ వంటి కార్యక్రమాలు ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెస్తున్నాయి. ఇటువంటి కీలకశాఖలో క్రియాశీల బాధ్యత నిర్వహించే అధికారులను ఇటీవల గుండాల తహసిల్దార్‌కు పోస్టింగ్ ఇచ్చిన వారం తిరగకముందే అదే అధికారులను డిప్యూటేషన్‌లప తీసుకుంటూ ఇతర ప్రాంతాల్లో సేవలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. వాస్తవంగా గుండాల తహసిల్దార్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా సీనియర్ అసిస్టెంట్, ఏఆర్ఐ, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు జిల్లా ఉన్నతాదికారుల దృష్టిలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు కొనసాగిస్తున్నారు. ఫలితంగా నిత్యం కార్యాలయం చుట్టూ భూ సమస్యల పరిష్కారానికి నోచుకోక చెప్పులరిగేలా తిరుగుతున్న జిల్లా ఉన్నతాధికారులు డిప్యూటేషన్‌లు రద్దు చేసే ఆలోచన చేయకపోవడంతో పరిష్కారినికి నోచుకోవడం లేదు. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించాలనే బృహత్కర లక్ష్యంతో ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టిన అధికారుల ఖాళీ కుర్చీలతో రోజురోజుకు గుండాల మండలంలో సమస్యలు పెరిగిపోతున్నాయే తప్ప సమస్యలు మాత్రం తీర్చలేకపోతున్నారు. ఉన్న సిబ్బంది ధరణి పోర్టల్ ధర వచ్చే భూ సమస్యలను పరిష్కరించడానికి రాత్రి పగుళ్ళు శ్రమిస్తున్న ఉన్నతాధికారులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విదుల్లో చేరి ఇతర ప్రాంతాల్లో డిప్యూటేషన్‌లపై విధులు నిర్వహిస్తున్న సదరు డిప్యూటేషన్‌లు రద్దు చేయకపోవడమే కాకుండా కనీసం ఖాళీగా ఉన్న ఖాళీలను సైతం భర్తీ చేయకపోవడంతో తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యలు కుప్పలు తిప్పలుగా పేరుకుపోతున్నాయి. దీనికి తోడు మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో అందుకు సంబంధించిన కసరత్తు ఊపు అందుకోవడంతో స్థానిక రెవెన్యూ శాఖలో పనిచేసే సిబ్బంది పనిభారం అధికమై నరకయాతన అనుభవిస్తున్నారు. కాగా గుండాల మండలంలో 20 గ్రామపంచాయతీలు ఉండగా ఒకే ఒక్క రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఉండడంతో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిత్యం గ్రామాలు తిరగాల్సిన పరిస్థితి నెలకొంటుండడంతో కార్యాలయాలను వచ్చే రైతులు భూ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు వ్యవసాయ రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.

# చింతపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

దీంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిలో తల్లి కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి మద్దిమడుగు ప్రసాద్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ మణిపాల్, వనం మల్లిఖార్జున్‌లు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్టు పోలీసులు తెలిపారు. మిగతా ఇద్దరికి గాయాలు అయ్యాయని తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ సతీష్‌రెడ్డి, నాంపల్లి సిఐ నవీన్‌కుమార్, దేవరకొండ డిఎస్పీ గిరిబాబులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.



# కల్తీ పాల తయారీ వ్యాపారులు అరెస్ట్



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** కల్తీ పాలు తయారు చేస్తూ పట్టుబడిన వ్యాపారుల సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలో భీమనపల్లి, కనుముకుల గ్రామాలలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ఎం.విక్రమ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భీమనపల్లి కనుముకుల గ్రామాలలో కల్తీ పాలు తయారు చేస్తూ వ్యాపారాలు సాగిస్తున్నరన్న సమాచారం మేరకు ఎస్ఓటీ పోలీసులు కల్తీపాల కేంద్రాలపై దాడులు చేసి, కల్తీ పాలు తయారు చేస్తున్న కప్పల రవి, కుంభం రఘులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 450 లీటర్ల కల్తీ పాలు, 300 ఎంఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్, 4 డోలోఫర్ స్కిన్డ్ మిల్క్ పౌడర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు పంపిస్తున్నాట్లు, కల్తీ పాలను టెస్టు నిమిత్తం ల్యాబ్ పంపిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రైతులు ఉద్యానవన శాఖ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ బి.నీరజ



**త్రిపురారం, 20సెప్టెంబర్, ప్రభాతవార్త:** రైతులు ఉద్యానవన శాఖ ఇచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ ఫామ్ సాగును పెంచాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉధ్యానవనశాఖ ఉపకులపతి , చైర్ పర్సన్ డాక్టర్ బి.నీరజ అన్నారు. బుధవారం మండలంలోని దుగ్గేపల్లి గ్రామ శివారులోని డాక్టర్ ముువ్వా రామారావు ఆయిల్ ఫామ్ క్షేత్రాన్ని పరిశోధన సంచాలకులు డాక్టర్ ఏ.భగవాన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫామ్ పంట సాగుకు రైతులు తీసుకుంటున్న చర్యలు,సమీకృత వ్యవసాయం విధానంలో అనుసరిస్తున్న నూతన పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.ఆమె మాట్లాడుతూ భూసారం, నీటి లభ్యత ఆధారంగా పంటలు వేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే రాయితిలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ నెల 28న ములుగునందు ఆయిల్‌ఫాం శాస్త్రవేత్తలచే ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించబడుతుందని ఆసక్తిగల,ఆయిల్ ఫాంసాగు చేసే రైతులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉధ్యానవన ,పట్టు పరిశ్రమ అధికారిణి సంగీతలక్ష్మి, అనుముల క్లస్టర్ అధికారి కె.మురళి, పతంజలి ఫుడ్స్ , ఆయిల్‌ఫామ్ సంస్థ డీజిఎం యాదగిరితోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చరణ్ మృతి.. కళ్లను వాసవిక్లబ్ నేత్రాలయానికి అందజేత

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అలేటి చంద్రకాంత్ అలియాస్ చరణ్(23) వాసవిక్లబ్ నేత్రాలయానికి రెండు కళ్లను అందజేసిన న ం ఎ ా ట న మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మి ం ర్యా ల గ ూ డ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన అ ల ే ట ి మధుసూదన్–అంజిలి దంపతుల కుమారుడు చంద్రకాంత్ గత అరు నెలలుగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో ఉంటున్న తన సోదరుడు శివ వద్ద ఉంటూ గడ్డిపల్లిలోని సంతోష్‌మాత రైస్‌మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నాడు. సొంత పనుల నిమిత్తం తన ద్విచక్రవాహనంపై మంగళవారం మిర్యాలగూడకు వచ్చి తిరిగి బుధవారం తెల్లవారుజామున విధులకు హాజరయ్యేందుకు కోదాడ–జడ్చర్ల హైవేపై వెళ్తుండగా మిర్యాలగూడ మండలం అవంతీపురం సమీపంలో కుక్కను తప్పించే క్రమంలో బైక్ స్పిడ్ అయ్యి బలంగా డివైడర్లను కొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఏరియా అసుపత్రికి చరణ్‌ను తరలించినప్పటికీ అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయమై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు. కాగా ప్రమాద సమాచారం తెలుసుకున్న వాసవిక్లబ్ అర్సిమాశెట్టి శ్రీనివాస్ అసుపత్రికి వెళ్లి బంధువులను ఓదార్చి నేత్రదానం విశిష్టతను తెలియజేయడంతో స్పందించిన కుటుంబ సభ్యులు చనిపోయిన చంద్రకాంత్ రెండు కండ్లను వాసవిక్లబ్ కంటి అసుపత్రికి అందజేశారు.

# ఎండుతున్న వరిపంటను కాపాడండి - సిపిఐ

## - సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

సాగర్ ఆయకట్టుకు వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి వరిపంటలను కాపాడాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని పొనుగోడు, రామచంద్రాపురం, మర్రికుంట గ్రామాలలో సిపిఐ మండల కమిటి, రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం పర్యటించి ఎండిపోతున్న పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు తిరగబడక ముందే సాగర్ ఎడుమ కాల్వకి నీటిని విడుదలచేసి రైతలను ఆదుకోవాలని కోరారు. సాగర్ ఆయకట్టులోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి వెంటనే నీటిని విడుదల చేయించి పంటలను కాపాడాలన్నారు. వానాకాలం పంటలకు ప్రభుత్వం సాగర్ నీటిని విడుదల చేస్తుందనే నమ్మకంతో సాగర్ ఆయకట్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులు వరిపంటను సాగుచేశారని తెలిపారు. ఇప్పటివరకు సాగు నీరు రాకపోయినప్పటికి బోర్లు, బావుల ద్వారా పంటలను కాపాడుకున్నారని తెలిపారు. నేడు పంటలు పొట్ట దశకు చేరుకుని భూగర్భజలాలు తగ్గటంతో బోర్లు, బావుల ద్వారా కూడా నీరు సరిగ్గా అందకపోవడంతో వేసిన పంటలు రైతుల కండ్ల ముందే ఎండి పోతున్నాయని పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి పంటలను ఆదుకోవాలన్నారు. పంటలు ఎండి పోయి రైతులు గోస పడుతుంటే ప్రభుత్వం కాని ప్రజాప్రతినిధులు కాని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.



రైతుసంఘం నాయకులు బిల్ల కనకయ్య మాట్లా డుతు తెలంగాణ రా ష్ట్రం సాధించుకున్నప్పటికి ప్రభుత్వం నీటి విడుదల చేయడానికి తాత్సరం చేయడంలో అర్ధంలేదన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టటం ప్రభుత్వానికి తగదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 490 అడుగులు నీటిమట్టం ఉన్నప్పడే నీటిని విడుదల చేశారని, నేడు 525 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికి పంటలను ఎండబెట్టడం అంటే రైతులను మోసం చేయడమేనన్నారు. ఒక్కో రైతు ఎకరానికి 20వేలు పెట్టుబడి పెట్టారని, నీటిని విడుదల చేయకుంటే రైతాంగం ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, గంద్ర వెంకటరెడ్డి, వేశాల ఆంజనేయులు, చిలుక వెంకయ్య, బిల్లా కోటయ్య, అబ్రహం, వెంకటేష్, వెంకటప్పయ్య, జానక మ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల నిరసన దీక్షలు

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):*



గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకై నిరసన దీక్షలు చేపట్టనున్నారు. దీనిలో భాగంగా వైద్య విధాన పరిషత్ పరిధిలోని నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఉద్యోగులు బుధవారం నుండి ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో గురువారం నుండి తాము మధ్యాహ్నం సమయంలో నిరసనతో కూడిన దీక్షలను చేపట బోతున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భాను ప్రసాద్‌కు నోటీసును అందజేశారు.వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి డైరక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలని, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వా లని, కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని పలు డిమాండ్లతో నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె చేయనున్నారు. ఈకార్య క్రమంలో డాక్టర్ చక్రవర్తి, సుధా,చక్రవర్తి, రాజేశ్వరి, పద్మ, కోటేశ్వర్ రావు, బాలు,రాములు, వీరబాబు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకు కృషి - ఎంఇవో చత్రునాయక్

*గరిడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తామని మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. బుధవారం గరిడేపల్లిలో రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడ రేషన్ ఆధ్వర్య ంలో జరిగిన సన్మాన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ పరమైన అంశాలను చిత్తశుద్ధితో అమలు చేస్తామని తెలిపారు. గెజిటడ్ ప్రదానోపాధ్యాయుల బదిలీల్లో భాగంగా గరిడేపల్లి మండలంలోని కాంప్లెక్స్ పాఠశాలలు అయిన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చత్రునాయక్, కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముప్పాళ్ల సువర్ణ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు ఎలక సైదిరెడ్డి అధ్యక్ష తన



సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన వారిని శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు రణబోతు రవీందర్‌రెడ్డి, కసిరెడ్డి బాలసైదిరెడ్డి, వీరబాబు, బసవ కోటేశ్వరరావు, దాడి నర్సి రెడ్డి, చీకటి సైదులు, మునగ వెంకటేశ్వర్లు, రావుల రాంబాబు, వెంకటరె డ్డి, నాగమణి, సైదమ్మ, రేణుక, అనురాధ, శైలజ, చంద్రకళ, రేఖనర్స య్య, అనంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం కోసం విరాళం అందజేత

*బీబీనగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ నిర్మాణ పనులకు ఈసిఐఎల్‌కు చెందిన ఆవుల ప్రేమేందర్-సువర్ణ దంపతులు సమకూర్చిన రూ.100016లను బుధవారం ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార ్యక్రమంలో బచ్చు అశోక్ కుమార్ గుప్తా, సోము రమేష్, బడ్డీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాధాచార్యులు, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, బచ్చు చిదంబ రంగుప్తా, జంగ బుచ్చయ్య, జియాపల్లి తండా గ్రామశాఖ అద్యక్షులు గోవిందు నాయక్ తదితరులున్నారు.

# 27న వినాయక నిమజ్జన శోభయాత్రను ఘనంగా నిర్వహించుకోవాలి

## : మున్సిపల్ చైర్మన్

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ వ్యాప్తంగా ఈ నెల 27వ తేదీన వినాయక నిమజ్జన శోభయాత్రను ఘనంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ రాజు అద్యక్షతన గురువారం ఉత్సవ కమిటీల నిర్వాహకులతో మున్సిపాలిటీ పాలకవర్గం, పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ వ్యాప్తంగా ఒకే రోజు ఉత్సవ విగ్రహాలకు నిమజ్జన శోభయాత్రను నిర్వహించడంతో పట్టణానికి ఒక పండుగ వాతావరణం వస్తుందని, మార్పు కోసం ప్రతి ఒక్కరు సహృదయంతో ఆలోచించి సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్బంగా పోలీసులు, మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి సమస్య ఉత ్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ సమావేశంలో



పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, పాలకవర్గం, గ్రంధాలయ చైర్మన్ మల్లేశం, వివిధ పార్టీల నాయకులు ఊడుగు వెంకటేశం, సుర్వి నర్సింహాగౌడ్, బండారు నర్సింహా, యువజన సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీల ప్రతినిధులు తదితరులున్నారు.

# బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు

*పెద్దవూర, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో బుదవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి వినాయక విగ్రహాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పెద్ద వూరలో ఏడు విగ్రహాలు ఈదులగూడెం రంగప్ప కాలనీ చౌరస్తా, పీర్లకొట్టం దగ్గర రెడ్డి కాలనీ బ్రహ్మారావు ఇల్లు దగ్గర ఆయా కాలనీలో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీ తంగా భక్తి భావంతో ప్రజలు గణేష్ నవ రాత్రులను ప్రశాంతమైన వాతా వరణంలో నిర్వహించు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, ఉప సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అనిల్, ఉదయ్, కోటి, రవీందర్, కోటేష్, సైదులు, చందు, మధు, నాగయ్య, వూర నవీన్, బాలగౌడ్, సత్యం, రవి పాల్గొన్నారు.

**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD**

**Case No.1873/MSEFC/2021**

Dispute Between:

**M/s. Paam Commercial Pvt Ltd.,** 5-3-488, O.T. Road, Osmangunj, Hyderabad-12. **...CLAIMANT**

Vs

**M/s. MKV Engineering,** 12-5-94/A, Kothagudem, MLG Road, Nalgonda, Telangana-508001. **...RESPONDENT**

**NOTICE**

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on 26.09.2023 at 3.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

**//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//**

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

రానున్న ఎన్నికల్లో సిఎం కేసిఆర్ సిఎంగా హాట్రిక్ విజయం సాధించి దేశ రాజకీయాలకు కేంద్ర బింధువు కానున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభార్‌రెడ్డి అన్నారు. గురువారంవారం మండలంలోని కొయ్యలగూడెం, పీపల్‌పహాడ్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి వాడ వాడల్లో నెలకొన్న ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా అధికారులకు పలు సూచనలు చేశారు. కొయ్యలగూడెంలో అసంపూర్తిగా మిగిలియున్న చేనేత కార్మికుల షెడ్ నిర్మాణం కోసం మరో రూ.25 లక్షలతో అంచనా వేసి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా చేనేత కార్మికుల ఇండ్లను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్, ఢిల్లీ మాదవరెడ్డి, కొయ్యలగూడెం మాజీ సర్పంచు మాచర్ల కృష్ణ, ఆయా గ్రామ ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.



# అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులిప్పించేందుకు కృషి

: కేఎల్ఎన్ ప్రసాద్

*అనంతగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాలారం గ్రామంలో కొత్త లైసెన్సుల కోసం గీత కార్మికులకు టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ పాల్గొని అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇచ్చేందుకు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో ఎక్సైజ్ శాఖ మాత్యులు శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో అర్హులందరికి లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేస్తానని కేఎల్ఎన్ తెలిపారు. ఈ సందర్భంగా 75 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్సుల కోసం టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది ఏఎల్ఎన్ రావు, స్థానిక గౌడ సంఘ నాయకులు ముక్క రమేష్, ఎంపీటీసీ మట్టపల్లి సైదులు, ఉపేందర్, వట్టికూటి ప్రదీప్, మట్టపల్లి శంకర్, బాబు కొండలుగౌడ్ తదితరులు సంఘ



సభ్యులు పాల్గొన్నారు. ఎన్నో ఎళ్లుగా లైసెన్సుల కోసం ఎదురుచూస్తున్న మాకు ఈ అవకాశం కల్పించినందుకు గౌడ సంఘం నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సాగునీరు అందించి, ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలి: మునగాల మండల రైతాంగం

*మునగాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

పొట్ట దశకు వచ్చిన వరి పంట సాగునీరు అందక ఎండిపోయే దశకు చేరుకున్నాయని తక్షణమే సాగర్ ఎడమ కాలవ నుంచి నీటికి సరఫరా చేసి ఆదుకోవాలని మునగాల మండల ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యను జిల్లా మంత్రి ముఖ్యమంత్రికి తెలియజేసి పది రోజుల్లో సాగు నీరు అందించినట్లయితే పంట చేతికి వస్తుందని పేర్కొన్నారు. అందకపోతే పంటలు ఎండిపోయి అప్పుల పాలు కావాల్సి వస్తుందని 70 శాతం కౌలు రైతులే ఉన్నారని పేర్కొన్నారు. రైతుల బాధను ఆలకించిన ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ




అధికారులతో మాట్లాడారు. సాగు నీరు అందించి పంటను కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఆయకట్టు రైతులు ఉప్పల యుగంధర్‌రెడ్డి లింగారెడ్డి, ఇంద్రారెడ్డి, నాగయ్య, చలపతి, సైదులు, చిరంజీవి, నాగబాబు, నర్సయ్య, రామాంజనేయులు, కళ్యాణ్‌కుమార్, సాంబశివరావు, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలి: సర్పంచ్ శ్రీనివాసరావు

*అనంతగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి మరింత ఊపునిస్తూ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఖానాపురం గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవాలు కార్యక్రమం



కొనసాగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఉయ్యాల రాంప్రసాద్, పంచాయితీ కార్యదర్శి అక్షయ్‌తేజ్, ఉపాధ్యాయులు ఖాసిం, తిరుమల, రాజేశ్వరి, సీతారామయ్య, బిల్ కలెక్టర్ మంగమ్మ, గ్రామపంచాయితీ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.


## అంగన్‌వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. గత పది రోజులుగా జిల్లా కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఏండ్ల తరబడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వారు సర్వీసును క్రమబద్ధీకరించి వేతనాలను పెంచాలన్నారు. ఎంతో మంది అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలకు వయస్సు మీద పడినందున వారి సర్వీసును క్రమబద్ధీకరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణీలకు విలువైన సేవలు అందిస్తున్నందున వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:*



ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనుముల మండలం చింతగూడెం, రామడుగు, కొట్టాల, పెద్దవూర మండలం సంగారం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పెద్దవూర జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, గుంటుక వెంకటరెడ్డి, రవినాయక్, బోయ నరేందర్, శశిధర్‌రెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తడిర కొండల్, తగుళ్ల అంజయ్య, కూరాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోజిగూడెంలో డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ కోటా నిధులు రూ.2 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్



డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను సర్పంచు చిన్నం లావణ్య మల్లేశంతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిసాటి బాలమణి రాంరెడ్డి, వై.శ్రీనివాసచారి, అంజిరెడ్డి, పిసాటి దామోదర్‌రెడ్డి, పిసాటి రజిత, నర్సిరెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులున్నారు.




## బావుల్లో పూడిక తొలగిస్తున్న రైతులు

*నడిగూడెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*




వ్యవసాయ బావుల కింద వరిసాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు లేక వరిపైర్లు ఎండిపోతున్నాయి. భూగర్భ నీటి మట్టం అడుగంటింది. వేల రూపాయలు ఖర్చు చేసి వ్యవసాయ బావులు నిర్మించుకున్నారు. భూగర్భ నీటి మట్టం అడుగంటడంతో వ్యవసాయ బావుల్లో నీటి మట్టం తగ్గింది. దీంతో వరిపైర్లకు నీరు అందక ఎండిపోతున్నాయి. ప్రొక్లెయిన్లతో వ్యవసాయ బావుల్లో పూడిక తొలగిస్తున్నారు. ఇప్పటికే బావుల నిర్మాణానికి వేలాది రూపాయలు ఖర్చు పెట్టిన రైతులు పూడిక తొలగింపుకు మరింత ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఆర్థికభారం పడుతుందని రైతులు వాపోతున్నారు. మండలంలోని వ్యవసాయబావుల కింద వరిసాగు చేసిన రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. మరో వారం పది రోజులు వర్షాలు కురవక పోతే బావుల్లో నీటిమట్టం మరింత తగ్గి పూర్తి స్థాయిలో వరిపైర్లు ఎండి పోనున్నాయి. ఈ ఏడాది వానాకాలంలో వరిసాగు చేసిన రైతులకు వాతావరణ పరిస్థితులు అనుకూలించ లేదు.

## దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం


*నడిగూడెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల నియామక పరీక్ష (టిఆర్‌టి) దరఖాస్తుల స్వీకరణ బుధవారం ప్రారంభమైంది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5089 ఉపాధ్యాయుల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 21 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబర్ 20 నుంచి 30 వరకు పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 1739, భాషా పండితులు పోస్టులు 611, పిఈటిలు 164, సెకెండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టులు 2575, పోస్టులు భర్తీ చేయనున్నారు. చాలా సంవత్సరాల తరువాత నోటిఫికేషన్ జారీ చేయడంతో భారీగా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. రూ.1000 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా వెంపటి

*అనంతగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా వెంపటి వెంకటేశ్వరరావు నియామకమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ, చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు అమరవాది లక్ష్మీనారాయణకు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములుకుక కృతజ్ఞతలు తెలిపారు.



## అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు

రాజాపేట (ప్రభాతవార్త):



మందిరంలో కొలువుతీరిన నవరాత్రి ఉత్సవాల గణనాథుని బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా బెజుగం శ్రీనివాసులు సరిత దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో శ్రీస్వామి వారిని కొలిచారు. రాత్రి భజన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామివారికి ప్రత్యేక పూలమాలలు వేసి పూజలు జరిపారు.

# ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

మండలంలోని మరిపడిగ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు చుడి పరీక్షలతో పాటు గాలికుంటు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశువులలో మేలుజాతి రకాలను ఉత్పత్తి చేయడంలో పశుగణాభివృద్ధి సంస్థ తీరును కొనియాడారు. అలాగే పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న వ్యాధి నివారణ టీకాలను రైతు తప్పనిసరిగా తమ పశువులకు ఇప్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా 53 పశువులలో చూడి పరీక్షలు, 220 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుంపల శ్రీనివాస్, పాల సంఘం చైర్మన్ రెడ్డి, రాజుల మల్లేష్, పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, గోపాలమిత్ర



సూపర్వైజర్ భానుచందర్, విఏ ప్రవీణ్, గోపాలమిత్రలు గోవింద్, కృష్ణయ్య, శ్రీను, శేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్ళ మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయి

రాజాపేట (ప్రభాతవార్త :

తొమ్మిదేళ్ళ మోడి, కేసిఆర్ ప్రభుత్వాలు ప్రజలను నిట్టనిలువునా మోసం చేశాయని, ఈ ప్రభుత్వాలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం రఘునాథపురం, చిన్న గౌరాయిపల్లి గ్రామాల ప్రజా సంఘాల ఉమ్మడి జనరల్ బాడీ సమావేశం భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకుడు బత్తెం మధు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, కేసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా, కనీస సిగ్గు ఎగ్గు ఏమిలేకుండా అధికారమే లక్ష్యంగా, గృహ లక్ష్మి మని, బీ సీలకు లక్ష రూపాయలు, తదితర ఓట్ల కోసం పథకాల ఆశలకు గురిచేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను మా పార్టీ కార్యకర్తలకే ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతూన్నారని, ప్రజల డబ్బు వీళ్ళ జాగీరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజాన అంటే అది ప్రజా ఖజాన, అది ప్రజల సొమ్ము, ప్రజల ఖజానాను పథకాల పేరుతో దోచుకోవడం నీతిమాలిన విధానం అని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ కేబినెట్ ఆమోదించిన 33



శాతం మహిళా బిల్లు, పురుషాధిక్య ఆధిపత్యాన్ని నివారించేది కాదని అది, ఆధిపత్య, అగ్రవర్ణ కులాలకు చెందిన బిల్లని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహిళా ఓట్లను పొందడానికి తెచ్చిన మహిళా బిల్లని, ఇందులో ఆర్థిక, సామాజిక, వెనకబడిన వర్గాల మహిళలకు పెద్దగా ఒరిగేదేమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్చ కొంగరి సాయిరాం, కొంగరి ప్రమీలచ, గడ్డం పద్మ, శ్యామల రామకృష్ణ, ఉడుత రాజు, పుండరీకం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అస్మతుల్లా 16వ వర్ధంతి

భువనగిరి (ప్రభాతవార్త):



పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సయ్యద్ అస్మతుల్లా షా 16వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అస్మతుల్లా తన జీవితమంతా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశాడని, చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి ఉండే కుల మతాలకతీతంగా అందరినీ ఆదరిస్తూ పలు సలహాలు ఇచ్చేవాడని ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ రాములు, పోతం చిట్టి చంద్రపాల్, జయకర్, ఏనుగు ధర్మారెడ్డి, తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్‌కుమార్, అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

### రైతులకు రుణమాఫీ లబ్ది జరిగేలా చర్యలు

### ఎరువుల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

జిల్లాలో సకాలంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైద్రాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్‌పాటిల్, జె. శ్రీనివాస్‌లతో కలిసి జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి రైతు రుణమాఫీ ఎరువుల లభ్యత, ఆసరా పింఛన్, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి, జీవో 58, హరితహారం, పంచాయతీ భవనాలు నిర్మాణం, హరితహారం, ఆయిల్‌ఫామ్ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రుణమాఫీ జరిగిన అర్హత గల రైతుకు పంట రుణం రెన్యూవల్ జరగాలని రైతులకు రుణమాఫీ ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులతో మాట్లాడుతూ వారం రోజుల్లో ఆయిల్ పామ్ సాగు జరిగేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయాలని, ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిసాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ చివరినాటికి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య గృహలక్ష్మి పథకానికి సంబంధించి .జిల్లాకు కేటాయించిన ఇండ్లకు లబ్దిదారులకు త్వరితగతిన ఎంపిక చేసి రెండు వారల్లో ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో



ఉన్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్ షిప్‌లో మిగిలిన 52 ఓపెన్ ప్లాట్లు, 200ప్లాక్షిక నిర్మాణ గృహాలు వేలం ద్వారా అమ్మకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కోశాధికారిగా మంచాల రఘు

రాజాపేట (ప్రభాతవార్త):



పాఠశాలల యాజమాన్యం సంఘం కోశాధికారిగా రాజాపేటకు చెందిన మంచాల రఘు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కొణతాల ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శిగా షేక్ నయీమ్ అహ్మద్‌లు ఎన్నిక జరిగినట్లు మంచాల రఘు తెలిపారు. ట్రస్మా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. రాజాపేటకు చెందిన మంచల రఘు కోశాధికారిగా ఎన్నిక కావడం పట్ల రాజాపేటలోని అన్ని పార్టీల నాయకులు, జర్నలిస్టులు, యువకులు ఉద్యోగులు అభినందించారు. రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందినలు తెలిపారు.

## కలెక్టరేట్ ఎదుట ధర్నాలో రాజాపేట అంగన్వాడీలు

రాజాపేట (ప్రభాతవార్త):

అంగన్వాడీ టీచర్లు ఆయాలు సెంటర్లకు తాళాలు వేసి సమ్మె చేస్తుండగా ప్రభుత్వం స్పందించకపోవడంతో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లాలోని అన్ని మండలాల వారితో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



## మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా కల్పించాలి

రాజాపేట (ప్రభాతవార్త):

మహిళలకు చట్టసభల్లో 33శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి మంగళవారం లోక్‌సభలో మహిళాబిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించకుండా మహిళాబిల్లు ప్రవేశ పట్టడం పట్ల కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాజాపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద చౌరస్తా నుండి గాంధీ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా జూకంటి ప్రవీణ కుమార్ మాట్లాడుతూ మహిళా బిల్లు ముసుగులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. 70సంవత్సరాలుగా స్వతంత్ర భారతదేశంలో శ్రమతోని సంబంధం లేని వర్గాలు ఈ దేశాన్ని పరిపాలించాయన్నారు. మహిళా బిల్లు ముసుగులో దొరలు స్థానంలో మళ్లీ దొరసానులకు పట్టం కట్టే విధానానికి స్వస్తిపలికారాన్నారు. శ్రామిక కులాలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును మేము వ్యతిరేకిస్తామన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా విషయంపై అన్ని రాజకీయ పక్షాల తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. బీసీ ప్రధాని ఉండి కూడా మహిళా బిల్లులో బీసీ మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రస్తావించకపోవడం శోభనీయమన్నారు. మహిళా బిల్లులో శ్రామిక కులాలకు భాగస్వామ్యం కల్పించినప్పుడే ఆ బిల్లుకు సార్థకత ఉంటుందన్నారు. అదేవిధంగా చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బీసీల సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నారు. బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నేత మోత్కుపల్లి రాజు, యువజన సంఘం నాయకుడు చాడ శ్రవణ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ పాలనతో గ్రామాలకు మహర్ధశ

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ముఖ్య మంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలో 2.55కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రవీంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తుందని అన్నారు. సిఎం కెసిఆర్ వచ్చిన తరువాత ఆసరా



పెన్షన్లు, ఉచిత కరెంటు, రైతుభీమా, సిసిరోడ్లు తదితర పథకాలు ప్రవేశపెట్టిందని, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం అని వివరించారు. అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారు మారు పాకుల సురేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎన్నిమల్ల నిర్మల ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ నాగవరం ప్రభాకర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగవరం నరేందర్‌రావు, మాజి ఎంపిటిసి జెల్ల రేణుగౌడ్, ఉప సర్పంచ్ బొడ్డుపల్లి శేఖర్, మాజి సర్పంచ్ నాగవరం వెంకటేశ్వర్‌రావు, నాగవరం మహేష్, గ్రామ అధ్యక్షుడు నూతనం గంటి గోపాల్, కాశిరెడ్డి రవీందర్, రేపని ఇద్దయ్య, జైహింద్‌రెడ్డి, ఎటెల్లి పర్వతయ్య, శ్రీను నాయక్, బద్యానాయక్, నోముల మల్లేష్, రాజ్‌కుమార్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరగకపోతే కిషన్‌రెడ్డిదే బాధ్యత

*చింతపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి బాధ్యతారాహిత్యవైఖరిని నిరసిస్తూ చింతపల్లి మండల చౌరస్తాలో ఎంఆర్‌పిఎస్ , ఎంఎస్‌పి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఏసుమాదిగ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్నమాదిగ, జిల్లా కో ఇంచార్జ బోడ సునీల్ మాదిగలు హాజరై మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టించడంతో కేంద్ర మంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, ఎస్సీ వర్గీకరణ జరగకపోతే కిషన్‌రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. తెలుగు రాష్ట్రాలనుండి ఏకక మంత్రిగా ఉన్న ఆయన మాదిగల ఆవేధన కేంద్రానికి విని పించడంలో విఫలం అవుతున్నారని అన్నారు. చరిత్ర ఆయనను క్షమించ దని, మాదిగలకు న్యాయమైన ముగింపు ఇవ్వాలన్నారు. ప్రతి మండలంలో ఉధ్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి దేవరకొండ



నియోజకవర్గ ఇంచార్జ్ మారుపాక గోపాల్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర జగన్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు ఆరెకంటి యాదయ్య మాదిగ, ఎర్ర వెంకటయ్యమాదిగ ,నల్ల వెంకటయ్యమాదిగ ,జిల్లా అబ్బయ్యమాదిగ, ఇజ్జమూరి నర్సింహ్మామాదిగ, నల్ల శంకర్‌మాదిగ, ఊరే అంజయ్య మాదిగ, జనార్థన్‌మాదిగ, పోలె యాదయ్యమాదిగ, పెద్దిరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### ...నూనె రామస్వామి

*దేవరకొండ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*




మద్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. మద్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, వంట కార్మికుల అక్రమ తొలగింపును ఆపాలని, వారికి గుర్తింపు కార్డులు, రోజుకు 6వందలు, ప్రమాదభీమాచీఎస్ఐ సామాజిక బధ్రత సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మద్యాహ్న భోజన పథకం విజయవంతం కావడంలో వారి పాత్ర కీలకమని అన్నారు. వెంటనే కార్మికులకు ఇచ్చిన హామిలు నెరవేర్చాలని అన్నారు. ఈ నెల 8వ తేదీన చలో హైద్రాబాద్ కార్మికులతో వేలాదిమందితో ధర్నా రుగుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు జంపుల జంగమ్మ, నోముల ధనలక్ష్మి, పగిడిమర్రి అంజమ్మ, సైదమ్మ, వెంకటమ్మ, అక్బర్, శోభారాణి, సుమిత్ర, స్వాతి, లక్ష్మమ్మ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజం టివి9ను బ్యాన్ చేయాలి



### ...ముదిగొండ మొగులయ్య

*చింతపల్లి,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*

రానున్న ఎన్నికల నేపథ్యంలో టివి9 చేపట్టిన సర్వేలో భాగంగా పార్టీలపై ప్రజల అభిప్రాయం కోసం నిర్వహించిన ప్రశ్నాసరళిలో వివిద అగ్రకుల పార్టీల పేరును ప్రస్తావిస్తూ అభిప్రాయ సేకరణ జరిగిందని ,బహునుల ప్రధాన పార్టీ, జాతీయ హోదా కలిగిన బహుజన సమాజ్ పార్టీ పేరును ప్రస్తావించకుండా బహుజనులను తీవ్రంగా అవమానించారని అన్నారు. అటువంటి ఛానల్‌ను తెలంగాణ పల్లెల్లోకి బహుజన వాడల్లోకి రాకుండా తరిమి కొట్టాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం చింతపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బహుజనులను అవవ ానించిన ఛానల్ తన వైఖరి మార్చుకోవాలని ,లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ దేవం కొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వారాల ఆంజనేయులు యాదవ్, తెలంగాణ విద్యార్థి జెఏసి చైర్మన్ చెన్నయ్య, భావాండ్లపల్లి దేవరకొండ నియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి ప్రకాష్, అనాజ్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, చింతపల్లి బివిఎఫ్ మధు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఖబ్జా చేసిన వ్యక్తిపై కలెక్టర్‌కు వినతి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం పరిధిలో సర్వే నెం. 43లో ఎకరం ప్రభుత్వ భూమిని ఖబ్జాకు గురి చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న స్థానిక కౌన్సిలర్ బండమీది మల్లేశంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారని, తక్షణం అక్రమ కట్టడాలను కూల్చివేసి అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు గురువారం జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ విషయంపై పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చానా కింది స్థాయి అధికారులు తూతూ మ ంత్రంగా వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అన్యాక్రాంతంకు గురైన ప్రభుత్వ స్థలంపై సర్వే చేసి కాపాడాలని



ఆ గ్రామానికి చెందిన నర్సింహా, గణేష్, రంగయ్య తదితరులు విన్నవించారు.

# పుస్తక పఠనం జ్ఞానవృద్ధికి తోడ్పడుతుంది

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరిలోనూ పుస్తక పఠనం అనే అలవాటు తప్పక ఏర్పడాలని, దంతో ప్రపంచ విశయాలు, పరిసరాల జ్ఞానం కలుగుతుందని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , జిల్లా గ్రంధాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి తో కలిసి మండలంలోని నక్కలపల్లి గ్రామంలో పౌర పఠన మందిరాన్ని (గ్రంధాలయాన్ని) ప్రారంభించి మాట్లాడారు. సెల్ ఫోనుల సామాజిక మాధ్యమాల కన్నా మంచి పుస్తకాలు, వార్తాపత్రికలు వంటివి మనకు



ఎటువంటి హాని చేయకపోగా విజ్ఞానాన్ని , విజ్ఞతను పెంచుతాయని వారు అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఎంపిటిసి కనుకు అంజయ్య, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, పార్టీ ప్రచార కార్యదర్శి భాషపాక రవి కుమార్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధికి సన్మానం

చిట్యాల, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా బిజెపి అధికారి ప్రతినిధిగా చికిలంమెట్ల అశోక్ ఎన్నికైన సందర్భంగా బుధవారం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచి అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శేపూరి రవీందర్, కన్నబోయిన మహాలింగం యాదవ్, మాస శ్రీనివాస్, పల్లె వెంకన్నగౌడ్, జయరావు రామకృష్ణ, గంజి గోవర్ధన్, గోషిక వెంకటేశం, గుండాల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

చిట్యాల, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):



బలగం సినిమా ఫ్రేమ్ సహదేవులు, శ్రీనివాస నాయుడు, భీష్మాచారి, భూమిక ప్రధాన పాత్రలో నటించిన రంగు తువాల వీడియో షూటింగ్ పోస్టర్‌ని మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత భీష్మాచారి పాట రాయడం, పాడడం, అందులో ప్రధాన పాత్రను నటించడం సంతోషకరంగా ఉందన్నారు. గతంలో నర్రా రాఘవరెడ్డిపై పాటలు రాసి అల్బమ్ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ, నర్రా బిక్షంరెడ్డి, రచయిత భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు

పెద్దవూర, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):



పెద్దవూర మండలంలోని సంగారం గ్రామంలోని కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, పిఎసిఎస్‌చైర్మన్ గుంటుక వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవినాయక్, బోయ నరేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలవాలని ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త



నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ శ్రీలంక దగ్గరలోని శ్రీ రామేశ్వరం ఆలయంలో నార్కట్ పల్లి ఉపసర్పంచ్ సిరివంగి స్వామి, మండల నాయకులు గడ్డం సత్తయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం చిరుమర్తికి తీర్థ ప్రసాదాలను అందించారు.ఆ భగవంతుడు తప్పక కరుణించాలని ప్రజల ఆశీర్వాదంతో గెలిచేలా చూడాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.మెక్కోటి దేవతల దీవెనలు ఆయనకు లభించాలని కోరుకున్నట్లు తెలిపారు.

## కల్లుగీత కార్మికులకు మోటార్ బైకులు ఇవ్వాలి

చిట్యాల, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):



కల్లుగీత కార్మికులకు తాటి ఈత వనాలకు వెళ్ళడానికి మోటార్ బైక్‌లను ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న డిమాండ్ చేశారు. కార్మికుల ప్రమాదాల నివారణ కోసం సేఫ్టీ మొకులు ఇవ్వాలని కోరారు. బుధవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అన్ని జిల్లా కేంద్రాలలో నీరా ఉత్పత్తులను తాటి ఉత్పత్తులు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కల్లుగీతను పరిశ్రమగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, బొల్లు రవీంద్రకుమార్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మామిడి హనుమంతు,కార్యదర్శి గుణగంటి కృష్ణ, అంజయ్య, శంకర్ గురిజా నరసింహ, పొట్లపల్లి కాటమయ్య, భూపతి వెంకన్న, పరమేష్, శ్రీకాంత్, రుద్రారపు పెద్దులు, ఐతరాజు యాదయ్యలు పాల్గొన్నారు.

## పలు నిర్మాణాలకు శంకుస్థాపనలు

### గణనాథులకు ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త



గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, అన్ని గ్రామాలలో కూడా మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుంది నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెం గ్రామాలలో రూ.15 లక్షల చొప్పున నిర్మించనున్న యాదవ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి, రూ.40 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి శంకుస్థాపనలు చేశారు.అనంతరం గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో నెలకొల్పిన వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ యానాల మాధవి రెడ్డి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బిసి కాలనీలో తన నిధుల నుండి రూ.3 లక్షలతో నిర్మించిన వినాయక మండపాన్ని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించి తొలిపూజలు నిర్వహించారు.గణనాధుని ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని , తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్ మరిన్ని పథకాలతో ప్రజలకు నిత్య సేవలందించేలా చూడాలని గణనాధుని కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్,ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్ పావని, దుబ్బ రవి, బొబ్బలి మల్లేష్,బొబ్బలి దేవేందర్, బాజ శ్రవణ్,బిసి సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## దాతృత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నకిరేకల్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త :



నకిరేకల్ చీమలగడ్డకి చెందిన చిత్తలూరి నాగరాజు భార్య మహేశ్వరి గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సమస్య తీవ్రంగా ఉండటంతో చికిత్స కోసం నిమ్స్ నుండి యశోద హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న నాగరాజు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ని సంప్రదించగా ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం వారి ఇంటికి వెళ్ళి రూ. 25,200లు నాగరాజు యొక్క తల్లి లక్ష్మమ్మకి సహాయం అందించారు. ఈకార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కిరణ్, నరేందర్, కృష్ణప్రసాద్, శ్రీను, సతీష్, గిరి పాల్గొన్నారు. నాగరాజు కుటుంబ సభ్యులు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌కి ధన్యవాదాలు తెలిపారు.వీరు కొందరు ఒక వాట్సప్ గ్రూప్‌గా ఏర్పడి ప్రతి నెల 200 జమ చేస్తూ జమైన డబ్బులతో గత 3 సంవత్సరాలుగా ప్రతి నెలా ఇలా ఆపదలో ఉన్న వారికి సాయం అందిస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. ఈ లిటిల్ సోల్జర్స్ చేస్తున్న మంచి పనిని అందరూ ప్రశంసిస్తున్నారు.

## పథకాల కార్డు గురించి ప్రజలకు వివరించి కార్డులు అందజేసిన దైద రవీందర్

నకిరేకల్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త :



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం 17వ వార్డులో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే 6 గ్యారెంటీ పథకాల గురించి మహిళలకు, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలుపగా ప్రజలు, మహిళలు ముక్తకంఠంతో ఈ పథకాలు అమలు అయితే మా జీవితాలు మారుతాయిఅని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు తెలంగాణ ప్రజల మనసుకు హత్తుకొనేలా ఉన్నాయని కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పే చేసే పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 6 గ్యారెంటీ పథకాలను అమలుచేస్తుంది కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీసింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, యండి యూసుఫ్, చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, సర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, చనగోని నాగరాజు, శ్రవణ్, పట్టేటి వెంకటేష్, మధు, సాయి, నల్లగొండ మహేష్, పందిరి సతీష్, ప్రభుకుమార్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సతీమణి మృతి

చండూరు,20సెప్టెంబర్,(ప్రభాతవార్త:



మాజీ మంత్రివర్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సతీమణి పాల్వాయి సృజమని బుధవారం రాత్రి హైద్రాబాద్‌లో మరణించారు.

## నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని : కలెక్టర్‌కు వినతి



నాంపల్లి, 20సెప్టెంబర్,ప్రభాతవార్త : పూర్వ తాలుకా కేంద్రం నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని,లేదంటే దేవరకొండ డివిజన్‌లోనే కొనసాగించాలని నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి,అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్‌కు కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ప్రస్తుతం 11మండలాలతో ఉన్న దేవరకొండ జిల్లా కేంద్రం అయితే నాంపల్లి ,చింతపల్లి ,మర్రిగూడెం, గుర్రంపూడ్ మండలాలతో నాంపల్లి రెవెన్యూ డివిజన్ అవుతుందని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. నాంపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు, అవకాశాలు ఉన్నాయని కలెక్టర్‌కు తెలిపారు. నాంపల్లిని దేవరకొండ డివిజన్‌లోనే కొనసాగిస్తామని కలెక్టర్ హామి ఇచ్చారన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో స్వామలవారి లింగోటం గ్రామ సర్పంచ్ అంగిరేకులపాండు,నాంపల్లి పట్టణ మాజి సర్పంచ్ పెరుమాండ్ల శైలజ శ్యాంసుందర్, సింగిల్‌విండో మాజి చైర్మన్ నాంపల్లి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు గాదెపాక వేలాద్రి, వంగ కొండయ్య యాదవ్, ఎస్‌కె.చాంద్‌పాషా, జర్నలిస్టులు గాలెంక గురుపాదం, సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, టిడిపి కార్యదర్శి మంగి మహేష్, సిపిఐ సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, బిజెవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్ గౌడ్, మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, జర్నలిస్టులు పెద్దిరెడ్డి అనంతరెడ్డి, వినోద్‌కుమార్,తిరుమణి శేఖర్, సైదులు, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరె సాయిరాం, ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ వీరమళ్ల నాగరాజు, తదితరులు ఉన్నారు.

# సూతన రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలి



వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

ప్రభాతవార్త సూర్యాపేట : సెప్టెంబర్ నెలాఖరు వరకు రుణమాఫీ జరిగిన ప్రతి రైతుకు నూతన రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో పలు అభివృద్ధి అంశాలపై నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. రుణమాఫీ ఎరువుల లభ్యత ఆసరా పెన్షన్లు, గృహలక్ష్మి, ఆయిల్‌ఫామ్ సాగు, 058, 59 తదితర అంశాలపై అధికారులతో సమీక్ష చేశారు. రుణమాఫీ ప్రక్రియకు సంబంధించి సాంకేతిక సమస్యలతో లబ్ధిపొందని రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రుణమాఫీ విషయంలో చివరి రైతు వరకు లబ్ధి జరగాలన్నారు. సకాలంలో ఎరువులు లభించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎరువుల స్టాక్‌ను నిత్యం కలెక్టర్లు మానిటరింగ్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 58కు సంబంధించి రెండవ విడత వచ్చిన దరఖాస్తుల పెండింగ్ ధృవీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అర్హులకు పట్టాలు పంపిణీ చేయాలని సూచించారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి జిల్లాకు కేటాయించిన ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి రెండు వారాల్లో జిల్లా మంజూరు పత్రాలు పంపిణీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 5483 భవనాలను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, ఎ.వెంకట్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషిః ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 : బీసీ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. హాలియాలోని చైతన్య ఫంక్షన్ హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గంలో 377 మంది బీసీలకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను వాడుకున్నారు తప్ప ఏ వర్గాల సంక్షేమానికి పాటుపడిన దాఖలాలు లేవన్నారు. జనాభాల 60 శాతం బీసీలు నేటికి ఆర్థికంగా రాజకీయంగా, వెనుకబడిన విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల అభ్యున్నతికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు అచరణ సాధ్యం కానీ హామీలను ఇస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్‌యడవల్లి విజయేందర్ రెడ్డి, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీలు బొల్లం జయమ్మ, మంచికంటి వెంకటేశ్వర్లు, చేకూరి హనుమంతరావు, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, రవినాయక్, బోనూతల నరేందర్, వైస్ చైర్మన్ నల్లగొండ సుదాకర్, నాయకులు బొల్లం రవి, ఉన్నం చినవెంకటేశ్వర్లు, సైదులు, నల్లమోతు వెంకటయ్య, గుంటుక వెంకట్‌రెడ్డి, చెన్నారెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుంది





-కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీ ఉద్యోగులు

భువనగిరి ప్రభాతవార్త : అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతి పట్టక తప్పదని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం హెచ్చరించారు. సిఐటియు ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని చేస్తున్న సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి రాస్తారోకో చేసి వాహనాలను నిలిపి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు మంత్రితో శాంతియుతమని చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లు పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు చెల్లించాలని, ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని, 10 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఏళ్ల తరబడి గ్రామాల్లో పట్టణాల్లో అంగన్వాడీ ఉద్యోగులు, ఆయాలు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్న ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి మార్చుకొని అంగన్వాడీ సెంటర్లను తాళాలు విరగొట్టి అంగన్వాడీ ఉద్యోగులను భయ భ్రాంతులకు గురి చేయడం ఐసిడిఎస్ అధికారులు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు బూరుగు స్వప్న, సిహెచ్. రామా కుమారి మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాకముందు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ గౌరవ వేతనం తీసుకొని పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కనీస వేతనాలు చెల్లిస్తామని ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన మాటలు నేటికీ అమలు కాలేదని, ప్రభుత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోయి విషయంలో బిఎల్ఓగా పనిచేస్తూ సేవలు చేయించుకోవడం తప్పమా సమస్యలు పరిష్కారం చేయడం లేదని, శాంతియుతంగా సమ్మె చేస్తున్న మా పట్ల ప్రభుత్వం వేధింపులు బెదిరింపులు ఆపాలని, మా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు, మంచాల మధు, బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# రహదారి పనులకు శంకుస్థాపన




నల్లగొండటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రహదారి పనులకు నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బిటి రహదారులను రేనివేషన్, రోడ్డు వెడల్పు కార్యక్రమాలను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా వాహనదారులకు, ప్రయాణీకులకు ఇబ్బందిగా మారిన చంద్రగిరి విలాస్ నుండి బాదగూడ బిటి రోడ్డు రెన్యువేషన్ పనులను చంద్రగిరి విలాస్ వద్ద భూమి పూజ చేసి ప్రారంభించారు. పంచాయితీరాజ్ శాఖద్వారా రూ.1.14 కోట్ల వ్యయంతో బిటి రోడ్డు బాదగూడెం వరకు పూర్తికానుంది. నల్లగొండ పట్టణం 7వ వార్డు సాయినగర్ నుండి ముషంపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం ఆర్అండ్‌బి శాఖ రూ.1.70 కోట్ల వ్యయంతో నిర్మించనున ్న పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ చాలాకాలం నుండి బాదగూడెం రోడ్డు ప్రయాణీకులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఇపుడు బాదగూడెం వరకు రెన్యువల్ బిటి రోడ్డు పూర్తవుతుం దని తాళ్లబావిగూడెం ఒకటిన్నర కిలోమీటర్ల కూడా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ప్రజలకు తెలిపారు. అనంతరం ముషంపల్లి రోడ్డు పనులు ప్రారంభిస్తూ ఇక్కడే బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేశామని, ఈ ప్రాంతంలో ఎస్ఎల్‌బిసి వద్ద రూ.115 కోట్లతో మెడికల్ కళాశాల సుందరంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. జూనియర్ కాలేజీ పక్కన రైతు బజార్ ఏర్పాటు చేశామని, అక్కడే బస్తీ దవాకానాకు స్థలం కేటాయించామన్నారు. సుమారు రూ.5 కోట్లు ఖర్చయ్యే రోడ్డు వెడల్పు పనులను ముషంపల్లి వరకు పూర్తి చేస్తామని ఈ ప్రాంతవాసుల ఇబ్బందులు తొలగిస్తామన్నారు. ఈ పనులన్నీ పూర్తి కావాలంటే కేసిఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలని శాసన సభ్యునిగా తనకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,సీనియర్ నాయకులు బొర్ర సుధాకర్, దత్త గణేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జెరిపోతుల అశ్విని భాస్కర్‌గౌడ్, మాదగోని గణేష్, నాగరత్నం రాజు, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, దేవ వెంకటరెడ్డి, బకరం వెంకన్న, బడుపుల శంకర్, అన్నారిగూడెం వెంకటరెడ్డి, ముషంపల్లి వెంకటరెడ్డి,వెలుగుపల్లి ఈ శైలజ, లక్ష్మారెడ్డి, ఈరటి బాలరాజు, జయప్రకాష్, నాయకులు దొడ్డి రమేష్, కుందూరి ప్రవీణ్ అంజిబాబు, వజ్జ శ్రీనివాస్, సయ్యద్ మదస్సర్ జాన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అదరహో నేతన్న ప్రతిభ

- సాంప్రదాయ వృత్తిలో ఔరా అనిపిస్తున్న కళాకారుడు
- ఒకే వస్త్రంపై 121 రంగులు ఆవిష్కరించిన ఘనుడు
- పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఎన్నో అవార్డులు, ప్రశంసల పర్వం
- ఉత్తమ చేతనే కార్మికుడిగా గుర్తింపు
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు










చేతులమీదుగా అందుకున్నారు.

బోగ బాలయ్య

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** ఆ చేనేత కళాకారుల ప్రతిభా నైపుణ్యం అద్భుతం ... 60 సంవత్సరాల వయస్సులోను 50 ఏళ్ల అనుభవం కలిగిన తన భాగస్వామితో కలిసి ఎంతో కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు ఆ నేతన్న .. వారి పనితీరును చూసి అందరూ ఆశ్చర్యచకితులే కాక పలువురు ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే వారు ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసలు పొందారు. తమ సాంప్రదాయం భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలనేదే వారి తపన, అందుకే వారు నతూన ఆవిష్కరణలకు జీవం పోసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారే చేనేత వస్త్రాలకు పుట్టినిల్లు అయిన భూధాన్‌పోచంపల్లి మండల కేంద్రానికి చెందిన బోగ బాలయ్య, సరస్వతీ దంపతులు భోగ బాలయ్య తన చిన్న నాటి నుంచి చేనేత వృత్తినే నమ్ముకుని సాధారణ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నప్పుడు తన తండ్రి వద్ద నుంచి చేనేత పనిని నేర్చుకున్నానని చెబుతున్నాడు. అతని పనిలో తన భార్య సరస్వతీ కూడా సహకారం కూడా ఉంది. వారికి చేనేత వస్త్ర తయారీలో ప్రధాన పాత్రలు పోషించే రంగులు అద్దకము, చిటికీలు చుట్టడము, మగ్గమునేయడంతో పాటు ఇక్కత్ డిజైన్‌లను రూపొందించడంలో మంచి ప్రతిభ ఉంది. వీరు తమ కళను మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం నేత పరిశ్రమల్లో వీవింగ్, డిజైనింగ్ నైపుణ్యం, జర్మనీ నుండి చేనేతలో మెలకువలు, తమిళనాడు వారి నుండి రంగుల అద్దకము గురించి నేర్చుకోవడం జరిగిందని తెలిపాడు. మన దేశం నుండి ఎంతో మంది విద్యార్థులకు, మేజర్ యూనివర్సిటీ నుండి ఫీల్డ్ ట్రిప్‌కు వచ్చిన వారికి అవగాహన కల్పించడం జరిగిందంటున్నాడు. మరికొంతమంది విద్యార్థులకు స్వతహాగా ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందన్నాడు. బాలయ్య తాను చేసే పనిలో నిత్యం కొత్తదనం కోరుకుంటాడు. అందుకే అద్భుతమైన ప్రతిభమైన కనబరుస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రస్తుత కాలానుగుణంగా డిజైన్‌లతో, రంగులతో యువతను ఆకర్షించే విధంగా వస్త్రాలు తయారు చేయాలని తలిచాడు.

### బాలయ్య, సరస్వతి దంపతుల అద్భుత కళా నైపుణ్యం

బాలయ్య సరస్వతి దంపతులు తమ ఇంటినే రీసెర్చ్ సెంటర్‌గా మార్చుకుని తమకున్న కళా నైపుణ్యంతో డై అండ్ డై ఇక్కత్‌తో ఎన్నో అద్భుతాలు సృష్టించారనే చెప్పొచ్చు. డబుల్ ఇక్కత్‌లో భారత దేశ చిత్రపటముతో పాటు 10వేల రంగులను రూపొందించి ఒక చరీ నేయడం జరిగింది. దీనికి గాను 2021లో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజా స్టేట్ అవార్డుకు ఎంపిక చేసి భార్య సరస్వతీకి సృష్టించి 121 డిజైన్‌లతో చీరను రూపొందించి చేనేత వస్త్రంపై రంగుల ప్రపంచాన్ని సృష్టించారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి స్వయంగా ఆయన ఇంటికి వెళ్ళి అక్కడ గంట పాటు గడిపి, వారి ప్రతిభను గుర్తించారు. ఉమెన్స్ డేను పురస్కరించుకుని హైద్రాబాద్‌లో రాష్ట్ర హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ కమీషనర్ బుద్ద ప్రకాష్ జ్యోతి చేతులమీదుగా సరస్వతీకి ప్రశంసాపత్రం లభించింది. జిల్లాలో బెస్ట్ వీవర్స్ అవార్డును కలెక్టర్ పమేలా సత్పతి

### ప్రభాతవార్తతో మాట్లాడుతూ ..

నా యొక్క 50 సంవత్సరాల అనుభవంతో 121 రంగులతో 121 డివిజన్‌లలో చీర, 10వేల రంగులతో డబుల్ ఇక్కత్‌లో ఇండియా మ్యాప్ చేశాను. నాకు ప్రభుత్వం సహకారం అందిస్తే ఇక్కత్ డిజైన్‌లలో కొత్తవి



తయారు చేయుటకు రీసెర్చ్ అండ్ ప్రొడక్షన్ ఏర్పాటు చేసి కొత్త తరం వారికి అద్భుతమైన డిజైన్‌లను తయారు చేయు విధంగా ఏర్పాటు అందించగలను.









# అంగన్‌వాడీ ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు జరపాలి

**– కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్‌వాడీ ఉద్యోగులు**



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటి (సిఐటియు, ఏఐటియుసి)ల రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు వేలాది మంది అంగన్‌వాడీ ఉద్యోగులు ముట్టడి చేయగా ఆఫీస్ స్థంభించి పోయింది. ప్రధాన గేటుకు తాళాలువేసి అంగన్‌వాడీ ఉద్యోగులు 4 గంటలపాటు బైఠాయించడంతో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఆఫీసుకు రాకుండా పోయారు. అంతకు ముందు డైట్ కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలు మాట్లాడారు. శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కార్మిక సంఘాలతో మొదట చర్చలు జరిపి వాగ్దానం చేసినవి అమలుపరచకుండా మాట మార్చడం సరైంది కాదన్నారు. పర్మినెంట్ కనీస వేతనాలు, గ్రాడ్యుటి, రిటైరెమ్రంట్ బెనిఫిట్స్, పెన్షన్, వారసులకు ఉద్యోగాలు, మినీ అంగన్‌వాడీలను పూర్తిస్థాయి కేంద్రాలుగా మార్చుతూ అధికారికంగా సర్క్యులర్ జీవోలు ఇచ్చి అంగన్‌వాడీల సమ్మె విరమింపజేయాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ 45 సంవత్సరాలకుపైగా అంగన్‌వాడీలు ఐసిడిఎస్ సంస్థలో పని చేస్తున్నా ఎలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ నీటి మూటగానే మిగిలిపోయిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు తాళాలు పగలగొట్టి టీచర్స్, ఆయాలను భయభ్రాంతులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. అనేక రాష్ట్రాలలో ఆయారాష్ట్ర ప్రభుతా్వలు తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి పర్మినెంట్ చేసి హెల్త్‌కార్డులు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాంలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు లక్షలు గ్రాడ్యుటి, పెన్షన్ పండుగ బొనస్, వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని వారన్నారు. అంగన్‌వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ.26వేలు ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మినారాయణ, ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం ప్రసంగించారు. సిఐటియు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎండి.సలీం, అవుత సైదయ్య, దోటి వెంకన్న, చాపల శ్రీను, దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్‌రెడ్డి, చింతపల్లి బయ్యన్న, ఏర్పుల యాదయ్య, డి.వెంకన్న, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటి నాయకులు కె.విజయలక్ష్మి, బి.పార్వతి, మణెమ్మ, సమతమ్మ, ఆర్.శోభ, ఎ.రజిత, ప్రమీల, అరుణ, సాయి, విజిత, అన్నపూర్ణ, కళమ్మ, పరిపూర్ణ, స్వరాజ్యం, శాంతికుమారి, మమత, సుభాషిణి, లక్ష్మి, ప్రకృతాంబ, లూర్ధుమేరీ, కళ్యాణి, పద్మ, సత్యమ్మ, నాగ మణి, విజయ, సైదాబి, శోభ, సుజాత, జయమ్మ, మనిరూప, రత్నమాల, జ్యోతి, గౌరి, అద్దంకి నరసింహ, పోలె సత్యనారాయణ, ధనుంజయగౌడ్, నాంపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

# ఈవీఎంపై అవగాహన




**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు వెంకటాపూర్ వేలుపల్లి దత్తాయిపల్లి గ్రామాల్లో బుధవారం ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాన్ని ఈవీఎంల ఇంచార్జ్ ఏపీఎం యాదగిరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వీఎంల వివి ప్యాడ్లపై అవగాహన కోసం గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓటు వేసే ప్రతి ఒక్కరు ఈ అవగాహనను సద్వినియోగం చేసుకొని ఓటును సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, గుడిపాటి శ్రీవాణి, అమరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శైలజ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడకమళ్ళ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి: సిపిఐ

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

గుంతలతో అధ్వానంగా తయారైన తడకమళ్ళ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ అధ్వర్యంలో బుధవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తడకమళ్ళ బైపాస్ దగ్గర నుండి కాల్వపల్లి బ్రిడ్జి వరకు 15 నుండి 20 సెంటర్లో గుంతలు ఏర్పడ్డాయని పార్టీ అధ్వర్యంలో గతంలో అందోళన చేయడంతో స్పందించిన అధికారులు పాత రోడ్డును తొలగించి కొత్త రోడ్డు పోసేందుకు కంకర, దువ్వ మిక్సింగ్ చేసి గత మూడు నెలల క్రితం రోడ్డు మీదపోయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి చేయకపోవడంతో రోడ్డు అధ్వాన్నంగా తయారైందని అరోపించారు. ఈ విషయమై అర్అండ్బి అధికారులకు ఫోన్ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు



నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎండి.సయీద్, దీరావత్ లింగానాయక్, ఎఐటియుసి నాయకులు వల్లంపట్ల వెంకన్న, పల్లా మాధవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వితరణ దాతకు ఎంపిపి సరళహన్మంతరెడ్డి ముందుకు రావడం అభినందనీయం

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు ఉదయం సమయంలో నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం ఇప్పటి వరకు 316రోజుకు చేరడం అభినందనీయమని బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధీరావత్ స్కైలాబ్నాయక్ అన్నారు. ఉచిత నిత్య, అల్పాహార వితరణకు దాతగా మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి ముందుకొచ్చి 200మందికి వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన లైన్స్క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్) సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో



డైమండ్ వనిత, గీత, బిఎంనాయుడు, భాగ్యలక్ష్మి, మురహరి, సామా శ్రీనివాస్, చైతన్య, సత్యానంద్, మిట్టపల్లి విజయభాస్కర్, లయన్స్క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, కార్యదర్శి సింగం రాంబాబు, శంకర్రెడ్డి, శంకర్, వాలంటరీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్రెడ్డి అధ్వర్యంలో అన్నదానం

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 39వ వార్డు సంతోష్నగర్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం అధ్వర్యంలో గణేష్ మండపం వద్ద టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్రెడ్డి సహకారంతో 300మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిధిగా నల్లగొండ డిసిసి అధ్యక్షులు శంకర్నాయక్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, కిసాన్సెల్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ నాయకులు పొదిల వెంకన్నయాదవ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు ఎంఎ



అరీఫ్, ఎస్సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, తలకొప్పుల సైదులుమాదిగ, మెరుగు శ్రీనివాస్, నర్సిరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కో-కన్వీనర్ కదారి వెంకట్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ను నిరసిస్తూ ద్విచక్రవాహనాల

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

కమ్మవారి సంఘం మిర్యాలగూడ, టిడిపి పార్టీ అధ్వర్యంలో టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ను నిరసిస్తూ బుధవారం పట్టణంలోని హనుమాన్పేట ఫ్లైఓవర్ నుండి రాజీవ్చౌక్,రామచంద్రపురం మీదుగా తిరిగి హౌజింగ్బోర్డు వరకు ద్విచక్రవాహనాల భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అర్టీసి బస్టాండ్ వద్ద ధర్నా చేసి జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటి సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సాగర్ నియోజకవర్గ ఇంచార్జి మువ్వ అరుణ్కుమార్, పట్టణ పార్టీ కన్వీనర్




వడ్డెబోయిన శ్రీనివాస్, నాయకులు, శ్రీనివాస్నగర్ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రామావతారం, బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్రావు, కాంగ్రెస్ నాయకులు పాదూరి ప్రసాద్, చలపతిరావు, గోపాలకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, చిలకల వెంకన్నయాదవ్, శంకర్రావు, రమేష్నాయక్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్లో వంట సామాగ్రిని దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



మండలంలోని ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటగది తాళాన్ని పగలగొట్టి వంట సామాన్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ప్రధానోపాధ్యాయుడు జైనులుద్దీన్ బుధవారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంటగది తాళాలు పగలగొట్టి గదిలోని సుమారు రూ.25వేల రూపాయల వంట సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని తెలిపారు.

## గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసిన వైస్చైర్మన్ కోటేశ్వర్రావు-చైతన్య

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 30వ వార్డులో బుధవారం ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన గణేష్ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని మిర్యాలగూడ మున్సిపల్ వైస్చైర్మన్ కుర్రా కోటేశ్వర్రావు, కౌన్సిలర్ కుర్రా చైతన్యలు ప్రారంభించారు. అనంతరర వారు గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు లింగంపల్లి చిరంజీవి, నక్కా అనిల్, బంటు నాగరాజు, కొట్టం సైదులు, కామాజి వెంకటేశ్వర్లు, సోమయ్య, రాముడు, తిరుపతమ్మ, లలిత, అనిత, రజిత, నక్కా లక్ష్మమ్మ, సరిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## 12వ వార్డులో మంచి నీటి క్యాన్ల పంపిణీ

*ఆలేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ పరిదిలో 12వ వార్డులో ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఇంటింటికి మంచినీటి క్యాన్లు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ఎంఎ ఏజాజ్, నీలం పద్మ, కట్టేగోమ్ముల సాగర్రెడ్డి, చింతలపని శ్రీనివాస్రెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, కుల్ల నర్సింహులు, బీజని బాస్కర్, సిరిగిరి సాగర్, వెంకటస్వామి, ఎగ్గిడి యాదగిరి, వల్లెపు ఉప్పలయ్య, అంగడి ఆంజనేయులు, దాడిగె అనిల్, బాల్దే రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్పై ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి

*ఆలేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*



ఆలేరు రెవెన్యూ డివిజన్పై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి వెంటనే స్పందించాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని గత 5 సంవత్సరాల నుండి ప్రజలపక్షం పార్టీల ఆధ్వరముచే ఉద్యమాలు చేస్తున్న ప్రజలకు పరిపాలన సౌలభ్యం కొరకు 5 మండలాలు విడదీసి ఆలేరును రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని గతంలో కలెక్టర్ అనితా రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని కాని ఇంతవరకు అధికార ప్రకటన రాకపోవడం శోచనీయమని అన్నారు. ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ను కలిసి అధికార ప్రకటన ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు మొరిగాడి శ్రీశైలం, చెక్కా వెంకటేష్, నీలం వెంకటస్వామి, ఎండీ సలీం, కుర్షిద్ పషా, గ్యార నరేస్, బాంబే రవి, సముద్రాల సత్యం, బెజడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరులను స్మరించుకుందాం

*త్రిపురారం,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



దేశ సమైక్యత సమగ్రతలకొరకు ప్రాణాలు అర్పించిన అమరుల స్ఫూర్తితో యువత పని చేయాలని బిజెపి సాగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ పానుగోతు రవికుమార్ నాయక్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకునే దేశ రాజధానిలో వారి స్మృత్యర్థం నిర్మించే స్థూపానికి మేరా మాటి,మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కంపసాగర్ గ్రామంలో ప్రతి ఇంటినుండి మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వీరులకు వందనాలు అనే నినాదంతో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రజలంతా సహకరించాల న్నారు.అంతకుముందు స్థానిక రామాలయంలో కలశపూజ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, పార్టీ బూత్ అధ్యక్షులు అవిరేండ్ల జానయ్య, బూత్ కమిటి సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ పాలన కొనసాగిస్తుందని అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మోతె మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో హుస్సేనాబాద్, కరక్కయలగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మంది ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశమంతా అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారు అని అన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ



నిరంతరం అండగా తోడుగా ఉంటుందని అన్నారు. కేసీఆర్ అమలు చేసే పథకాలు దేశ వ్యాప్తంగా మారుమోగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మల్లన్న యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## మోడీ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట

ఆలేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



మోడీ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట వేస్తుందని కేంద్ర కేబినేట్ తీసుకున్న నిర్ణయం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పనా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విలేకరితో ఆమె మాట్లాడారు. ఎన్నో దశాబ్దాల నుండి ఎదురుచూస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లు మోడీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం గర్వించదగిన విషయమన్నారు. గొప్ప నిర్ణయాలు గొప్ప వ్యక్తులకే వస్తాయని కొనియాడారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

## 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

సూర్యాపేట,సెప్టెంబర్20(ప్రభాతవార్త):

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి. విద్యానగర్ లో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,అన్నదానం మహాదానమని, వినాయక చవితి నవరాత్రి వేడుకలలో విద్యానగర్ నందు నెలకొల్పిన పలు వినాయక మంటపాల వద్ద తమ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ అన్నారు. విద్యానగర్ నందు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ సమీపంలో గజానన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రప్రాకర్ ఆధ్వర్యంలో బుధవారం నాడు భక్తులకు, వార్డు ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి



గుంటకండ్ల జగదీష్ రెడ్డి పంపిణీ చేసిన మట్టి విగ్రహాలను వార్డులో అనేక చోట్ల నెలకొల్పినట్లు తెలిపారు. వార్డులో ఇంటింటికి మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గణేష్ ఉత్సవాలలోభక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి, నిమజ్జనం కార్యక్రమం పోలీసు శాఖ వారి సూచనల మేరకు జరుపుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు సయ్యద్ సలీం, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, బెజగం ఫణి, దేవరశెట్టి ఉమారాణి, గజానన్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్

ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మేడి కృష్ణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మిరియాల చిన్ని ములకలపల్లి మధు, కోట లింగయ్యమాదిగ, సంపత్, భవన్, ప్రేమ్‌కుమార్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను ఎత్తివేయాలి

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బిసి సంఘం రాష్ట్ర కన్వీనర్ దీపికబిల్లా, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జ్యోతి యాదవ్, బిసి మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు మంజులగౌడ్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తొమ్మిదేండ్ల కాలంలో పెట్టని కేసులు బహుజన వాదం ఎత్తుకోగానే జానయ్యపై 71కి పైగా అక్రమ కేసులు పెట్టారని అన్నారు. వెంటనే పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయని పక్షంలో బిసి మహిళా సంఘం జానయ్యకు అండగా ఉండి ఎత్తివేసేంత వరకు పోరాడుతామన్నారు. గత ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపుకై కృషి చేసిన జానయ్య పై కక్షసాధింపు



చర్యలో భాగంగా అక్రమ కేసులు బనాయించడం సరైంది కాదన్నారు. బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సూచన మేరకు జానయ్య కుటుంబానికి మద్దతు తెలిపేందుకు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మహిళ నాయకురాళ్ళ శిరిష, శైలజ, మహేశ్వరి, అనిత, విజయ, సంధ్యారాణితదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ మృతి

మోతె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. నర సింహాపురం గ్రామానికి చెందిన కొండా రామూర్తి(65) ఉదయం గ్రామంలో రేషన్ పంపిణీ చేసి, మధ్యాహ్నం సూర్యాపేటలో ఇంటికి చేరుకున్నారు. రామూర్తి అస్వస్థతగా ఉందని తెలపడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స చేస్తుండగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. అతనికి భార్యతో పాటు కుమారుడు, కూతురు కలరు. రామ్మూర్తి మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పైళ్ల చేయూత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలో సంగం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రావుకర్ నాకర్‌రావ్ ఇటీవల మృతి చెందగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.1,32,000 చెక్‌ను, అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అదే గ్రామానికి చెందిన ఎన్.యాదయ్యకు మంజూరి అయిన రూ.62వేల చెక్‌ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు వారివారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటేరెడ్డి, ఎమ్మె లింగస్వామి, స్థానిక సర్పంచ్ కీసరి రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్, గొల్నేపల్లి సర్పంచ్ గుడూరు శివశాంతి రెడ్డి, వలిగొండ జడ్పీటీసీ వలుసం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉండాడి వెంకటేశం, వరికుప్పల మల్లేశం, ఉపసర్పంచ్ చింతాకుల వినోద నాగరాజు, సత్యనారాయణ, తాడూరి యాదగిరి పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న కుంభం అనిల్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని సంగం గ్రామానికి చెందిన స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాల నర్సింహ్మ, మామ బాతరాజు, బొందయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం జరిగిన అంత్యక్రియల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌రెడ్డి పాల్గొని అతని పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళుల్ల అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ రాజు, స్థానిక సర్పంచ్ కీసరి రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, సహదేవ్, పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

మోతె, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:



మోతె మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. అధ్యక్షులుగా పోగుల రమేష్, ఉపాధ్యక్షులుగా అర్వపల్లి శేఖర్, కార్యదర్శిగా కోట్ల సంజీవరెడ్డి, కోశాధికారిగా చం ద్రారెడ్డి, గౌరవ సలహాదారులుగా కేసాని వెంకన్న, ఎండి జానీమియా కాంపాటి జానయ్య, శీలం హనుమంతరావు, తుమ్మ కొమ్మ మధు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన పోగుల రమేష్ మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుంది



**మోత్కూరు, ప్రభాతవార్త :**

వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమని తెలిసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అబద్దపు ప్రచారాలుచేస్తున్నారని మోత్కూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నా శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గతంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వేలకోట్ల కరెంటు బకాయిలు మాఫీ చేసి, ఏకకాలంలో రైతు రుణాలను మాఫీ చేసి, రైతులకు ఉచిత కరెంటును ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, సాగునీటి కోసం ప్రాజెక్టులు కట్టింది, త్రాగునీటి కోసం కృష్ణ, గోదావరి జలాలను తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్‌మెంట్ తీసుకొచ్చిందని, పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, 108లను తీసుకొచ్చిందని పేదలకు భూములు పంచింది ఇండ్లు కట్టిచిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గతాన్ని బూచిగా చూపి పబ్బం పడుపుకోవాలని చూస్తున్నారని, కేసిఆర్ ఎప్పుడు తెలంగాణ సెంటిమెంట్‌ను ప్రజల మనోభావాలను అడ్డం పెట్టుకుని ఎన్నికలు వచ్చినప్పుడల్లా పథకాల ఆశ చూపి గెలవాలని చూస్తారే తప్ప తెలంగాణకు తాను చేసింది ఏమీ లేదని, తెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడతాయని తెలంగాణ బంగారు అవుతుందని మాయమాటలు చెప్పి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితుడే అని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే దళితులకు మూడు ఎకరాల భూమి లాంటి తదితర హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి ఏ ఒక్కటి నెరవేర్కఉండా అన్ని వ్యవస్థలను అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం తెలంగాణ ఇచ్చిందని, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొనే అన్ని హామీలను ఇచ్చిందని, ఖచ్చితంగా రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు.

## అధికార పార్టీ మహిళా కౌన్సిలర్ అరెస్టు

**భువనగిరి, ప్రభాతవార్త :**

డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం లేదని మున్సిపల్ కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చిన 4వ వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ నాయిని అరుణపూర్ణచందర్‌ను మున్సిపల్ చైర్మన్, పోలీసు రచయిత అరెస్టు చేయించడాన్ని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లు తీవ్రంగా ఖండించారు. ప్రజా ప్రతినిధి అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ .. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని, ప్రజల సమస్యలను పరిష్కరించడం కొరకు కార్యాలయంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తే పోలీసుల అండదండలతో అరెస్టు చేయించడం శోచనీయమని, సిగ్గుచేటని, మహిళా కౌన్సిలర్ అని చూడకుండా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టు చేయిస్తారా అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులును ఆయన ప్రశ్నించారు. మహిళా కౌన్సిలర్‌ను అరెస్టు చేయడంపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. తక్షణమే నాలుగవ వార్డు మురికి కాలువ సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, 26వ వార్డు కౌన్సిలర్ వీరపాక నరసింహా, 27వ వార్డు కౌన్సిలర్ నజీమా నస్రిన్, సలావుద్దీన్, 28వ వార్డు కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, 19వ వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మికృష్ణయాదవ్, 34వ వార్డు కౌన్సిలర్ కోళ్ళ దుర్గా, గంగాభవాని, నాయకులు గ్యాస్ చిన్నకాలియా, నాగరాజు, బట్టు సందీప్, వడిచర్ల శరత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మయాది 12వ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలి

**మోత్కూరు, ప్రభాతవార్త:**

గుండాల మండలం బ్రాహ్మణపెల్లిలో ఈ నెల 24న నిర్వహించే అమ్మయాది పెండెం ఫౌండేషన్ 12వ వార్షిఖోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ ఫౌండేషన్ చైర్మన్ కవి పెండెం సత్యనారాయణ, మోత్కూరు ప్రజాభారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం మోత్కూరు ఉన్నత పాఠశాలలో ప్రజాభారతి ఆధ్వర్యంలో ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పదకొండేళ్ళుగా సాహితీ రంగంలో, విద్యారంగంలో సామాజిక సేవా రంగంలో కృషి చేస్తున్న పలువురిని సన్మానించడంతో పాటు పేదలకు, పేద విద్యార్థులకు సామాజిక సేవలు అందిస్తున్న అమ్మయాధి సంస్థ ఎంతో అభినందనీయమైందని పేర్కొన్నారు.ఈ సభకు తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు ప్రముఖ సాహితీవేత్త డా.నందిని సిద్దారెడ్డి, లోక కవి డా.అందెశ్రీతో పాటు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డా.పోరెడ్డి రంగయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ వేదిక ద్వారా పలువురికి విశిష్ట పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాభారతి గౌరవాధ్యక్షుడు ఎసెన్స్‌చారి, ప్రధాన కార్యదర్శి గుమ్మడిల్లి వెంకన్న, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు టీ.మనోహరచారి, ఎం.జయశ్రీ, కే.మహేందర్, గాయకుడు అశోక్‌తో పాటు ప్రజాభారతి ప్రతినిధులు పాల్గొన్నారు.



## భువనగిరిలో ప్రారంభమైన లఘు చిత్ర చిత్రీకరణ

**భువనగిరి ప్రభాతవార్త:**

భారతీయ వివాహ వ్యవస్థ చాలా బలమైనది, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు వివాహ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందనే సందేశాన్ని కనులకు కట్టినట్లు చూపించే లఘు చిత్రం చిత్రీకరణ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శృతి నగర్‌లో బుధవారం ప్రారంభమైంది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదరికం నిర్మూలన, వివాహ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేసే సంఘటనలు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య సలహాదారులు, షార్ట్ ఫిల్మ్ అండ్ డాక్యుమెంటరీ డైరెక్టర్ సాయి ప్రసాద్ దర్శకత్వంలో నటినటులు నటించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ అధన్యక్షులు నాగారం అంజయ్య, షార్ట్ ఫిల్మ్ అండ్ డాక్యుమెంటరీ నటీనటులు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చక స్వామి మృతి

**రాజాపేట ప్రభాతవార్త:**



వెంకటేశ్వరస్వామి దేవాలయ అర్చక స్వామి కృష్ణమాచార్యులు బుధవారం కావడంతో మెరుగైన చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. గత ఏడు సంవత్స రాలనుండి ఆయన ఆలయ అర్చక స్వామిగా కొనసాగుతూ భక్తులకు ఆశీస్సులు అందజేశారు. ఆలయ అబివృద్ధి కోసం భక్తుల సంఖ్యను ఆలయానికి రప్పించుకునేందుకు ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని నిర్వాహకులు తెలిపారు. కొందరు భక్తులు కృష్ణ మాచార్యులు ఆశీస్సుల కోసం వచ్చేవారు ఉన్నారంటే ఆయన అర్చక వృత్తిపట్ల ఆదర్శంగా నిలిచాడని పలువురు వివరించారు. ఆయన మృతి పట్ల రఘునాథపురం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు ఉన్నత పాఠశాల సమీపంలో మృతదేహాన్ని ప్రజల దర్శనం కోసం ఏర్పాటు చేశారు. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కంఠతడి పెట్టుకున్నారు. అనంతరం కృష్ణమాచార్యులు స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా కేశవట్నంకు తరలించగా సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరిగాయి.

# యాద్రాద్రి భువనగిరి




## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త :**

టీఎస్‌టీయుటీఎఫ్ ఆత్మకూరు(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినటువంటి జూకంటి కరుణాకర్, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాలని పూలదండ, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రంమలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్టా రమేష్ మాట్లాడుతూ.. కరుణాకర్ యొక్క వృత్తి నిబద్ధతను, అంకితభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దర్శన వెంకన్న, సీనియర్ నాయకులు దడిపెల్లి వెంకన్న, జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ తొర్ర ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య, కోశాధికారి దొడ్డి రవి, ఉపాధ్యాయులు గనగాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మికుల సొసైటీలకు చేప పిల్లల పంపిణీ

**వలిగొండ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముత్స్యకార్మికుల సొసైటీల బలోపేతానికి అందించే చేప పిల్లల పంపిణీని బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని మల్లెపల్లి, ముద్దాపు,ం రెడ్డరేపాక గ్రామాల సొసైటీలకు డీఈఓ రాజారామన్ చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రంమలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, ఎంపీడీఓ లేంకల గీతారెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎమ్మె లింగస్వామి, ఎంపీఓ కేదారెశ్వర్, పీఆర్ఏఈ సుగుణాకరరావ్, నాతాళ్లగూడం సర్పంచ్ ఉలిపే మల్లేశం, కీసర్ల సత్తిరెడ్డి, ఎంపీటీసీలు సామ రాంరెడ్డి, మెటే నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ వాకిటీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చెరినవారు గడ్డల కృష్ణయాదవ్, బోగారం యాదయ్య, గణేష్, చొడ స్వామి, వల్లపు స్వామిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహ, ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేశ్, బండారు మైపాల్ రెడ్డి, కోడితార కన్నయ్య, జినుకల మల్లయ్య, ఎలిమినేటి పెంటయ్య, పొలెపాక నర్సింహ, వేమల రమేష్, చిన్న నర్సింహ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మన్ భారత్ కార్డులను పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించిన కార్డులను ఆత్మకూరు(ఎం) మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రామలింగయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బోట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్యపాల్గొన్నారు.

# అర్హులైన వారికి పథకాలు ఇవ్వాలని ఉరి వేసుకొని నిరసన

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్**

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో అర్హులకు దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేయాలని బుధవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు బిఎస్పీ ఆధ్వర్యంలో ఉరి వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ దళిత బంధు పథకంలో అన్ని విధాలా అర్హతలు ఉన్నవారికి ఇవ్వకుండా దళితబంధు, గృహలక్ష్మి, బిసిబంధుపథకాలను అధికార పార్టీకి మంజూరు చేశారని ఆరోపించారు. అర్హులైన వారికి కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం అధికార పార్టీ వారి కోసమేఈ పథకాలను ప్రవేశపెట్టిందా అని ఆయన ప్రశ్నించారు. అర్హులైన వారికి దళితబంధు, గృహలక్ష్మి, బిసిబంధు పథకాలను అమలు చేయకుంటే బిఎస్పీఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్



ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, గరిడేపల్లి మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, అవిరెండ్ల గురవయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన విద్యార్థినికి లయన్స్ క్లబ్ చేయూత

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థిని నాలం కీర్తి స్కిన్ క్యాన్సర్‌తో అనారోగ్యానికి గురికాగాబుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విద్యార్థిని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సభ్యులు కట్ట రవీందర్‌రెడ్డి రూ.5 వేలు, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు రూ.4 వేలు, మాజీఅధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి రూ.2వేలు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి రూ.1,000లు, జోన్ చైర్మన్



ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి రూ.1, 000లు, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి రూ.1,000లు, క్లబ్ సభ్యులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొప్పుల రంగారెడ్డి రూ.1,000లు, మొత్తం రూ.15వేలు విద్యార్థిని కీర్తికి అందజేశారు.

## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

*హుజూర్‌నగర్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరి సెక్టార్ లక్కవరం 3వ అంగన్‌వాడీ సెంటర్లలో సామూహిక శ్రీమంతాలను బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ అన్ని రకాల చిరు ధాన్యాలను తీసుకోవడం వలన గర్భిణీ, కిశోర బాలి కలకు రక్తహీనత లేకుండా నివారించవచ్చన్నారు. లక్కవరం గ్రామ సర్పంచ్ గుండెపంగు సౌజన్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమాదేవి, ఎంపిటిసి రణపంగు కాశమ్మ, ఉప సర్పంచ్ గొని సుజాత,



గ్రామ కార్యదర్శి కపిల్, రాజేష్, వార్డు మెంబర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ సమైక్య నెంబర్లు, గర్భిణీలు, బాలింతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మట్టపల్లి కృష్ణానది వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు

*మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పవిత్ర కృష్ణానదిలో గణేష్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయని గణేష్ ఉత్సవాలలో భాగంగా 3వరోజైన బుధవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జనానికి తరలివచ్చాయి.విగ్రహాలను నిమజ్జనాలు చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు మాత్రమే వెళ్ల విధంగా అనుమతిస్తున్నారు. మట్టపల్లి బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. అటు ఆంధ్ర నుండి ఇటు తెలంగాణ నుండి



నిమజ్జనాలకు విగ్రహాలుపెద్ద సంఖ్యలో తరలివస్తున్నాయి. బుధవారం కోదాడ డిఎస్పి ప్రకాశ్, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి మట్టపల్లి కృష్ణానది బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనప్రదేశాన్ని సందర్శించి అక్కడ ఉన్న సదుపాయాలను, ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు.

## పత్తి పంటను ధ్వంసం ,చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

*ఆలేరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

పత్తి చేను పంటను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన బుధవారం రోజున వెలుగులోకి వచ్చింది. స్థానిక రైతు మాల్‌రెడ్డి దనమ్మ భర్త రాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు రెవెన్యూ



శివారులో గల 1077 ఆ సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల విస్తీర్ణంలో గత కొన్ని సంవత్సరాల నుండి పత్తి చేను సాగు చేస్తుండగా రాత్రి సుమారు 20 గుంటల భూమిలో పత్తి చేనును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సుమారుగా 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. దీనికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 10వ వార్డులో మహా అన్నదాన కార్యక్రమం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

గణేష్ ఉత్సవాలలో భాగంగా 10వ వార్డులో రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా సిఐ రామ లింగారెడ్డి, ఎస్ఐ హరికృష్ణ, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా జరుగుతున్న వినాయక చవితి వేడుకలలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని సిఐ తెలిపారు.గుండా ఫణికుమారి రాంరెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ యరగాని శ్రీనివాస్, దొంతిరెడ్డి పద్మ, శ్రీనివాస్, శంభయ్య సౌజన్య ధనుంజయ్, కెఎల్ఎన్.రావు, మంజుల హరిబాబు, భాస్కర్, ఎడ్ల విజయ్, గురవయ్య, నాయకులు మీసాల కిరణ్, తండు సాయిరాం, గోపి, రాము, అఖిల్, నాగరాజు, పుష్ప,పురుషోత్తంరెడ్డి, దేవరం రాంరెడ్డి, సతీష్‌రెడ్డి, తేజరెడ్డిపాల్గొన్నారు.



# హుజూర్ నగర్




## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



స్థానిక వాసవిభవన్ ఆవరణలో బుధవారం గణపతిస్వామివారి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, శ్రీవాసవి మాత అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. రాచమడుగు సాంబశివరావు ఇందిర, విజ్యాల కనకదుర్గ ప్రసాద్ లక్ష్మి, గజవెల్లి రమేష్ ప్రసన్న పీటలపై ఆశీనులు కాగా సుదర్శనం ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి బోరు ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ఎన్‌టిఆర్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.1,15,500లతో ఏర్పాటు చేసిన నూతన బోర్,పైప్‌లైన్‌ను మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, 5వ వార్డు కౌన్సిలర్ అలక సరితలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్‌నగర్‌లో ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండగా గమనించి శాశ్వత పరిష్కారం కోసం దాత షేక్ హుస్సేన్ సహకారంతో బోర్ వేయించి మున్సిపల్ నిధులతో మోటార్ పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం బోరు దాత షేక్ హుస్సేన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వి.శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది శివ, జానీ, మట్టయ్య, వెంకన్న, నాయకులు హుస్సేన్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు

## మహిళ బిల్లును స్వాగతిస్తున్నాం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళ బిల్లును స్వాగతిస్తున్నట్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ లలితా భరత్ బుధవారం అన్నారు. పార్లమెంట్‌లో మహిళ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం శుభ పరిణామం. దశాబ్దాల పోరాటం ఫలించి బోతుందని మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఈ బిల్లుతో రాజకీయాలలోను మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మహిళలు చట్టసభలలో ప్రాతినిధ్యం వహిస్తే మహిళ హక్కుల కోసం మరిన్ని చట్టాలు తెచ్చే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

## గణేష్ మండపాల వద్ద కోలాహలం...

*మఠంపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

గణేష్ ఉత్సవాలలో భాగంగా మండలవ్యాప్తంగా గణేష్ మండపాల వద్ద భక్తుల సందడితో కోలాహలం నెలకొంది. గణేష్ ఉత్సవాలలో మూడవరోజైన బుధవారం మండలకేంద్రంలోని దుర్గానగర్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. , భజనలు, కోలాట ప్రదర్శనలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని రిలే నిరహార దీక్షలు

**తిరుమలగిరి 20 ప్రభాతవార్త**

పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై బిల్లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ దీక్షలో పాల్గొని మాట్లాడుతూ 77 ఏండ్ల స్వాతంత్ర భారతంలో ఎస్సీ రిజర్వేషన్లు ఉమ్మడిగా సాగడం వలన దశాబ్దాల తరబడి ఏకపక్షంగా దోపిడీకి గురవుతున్నామని జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ల కోటాలో ఎవరి వాటా వారికి న్యాయబద్ధంగా అందాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏండ్లుగా అనేక వేదికల మీద మాట్లాడి మద్దతు పలికి, లేఖలు రాసి, తీర్మానాలు చేసి, కమిషన్లు వర్గీకరణ పోరాటానికి కట్టుబడి ఉన్నామని బిజెపి అధికారంలో ఉండి కాలయాపన చేస్తుందని సత్వరమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ మాదిగ, మాదిగ ఉప కులాల ఛికరాల ఆకాంక్షను సాకారం చేసేలా కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ, ఖర్గే ప్రధానమంత్రికి లేఖ రాసి అలాగే పార్లమెంట్‌లో లో వ నె త్తి వ ా ది గ ల వ్ క్షా న్ నిలబడాలని



ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢీల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ అధిష్టానం స్పందించి ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు వచ్చేలా చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పడిశాల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు కందుకూరి శ్రీనివాస్, కందుకూరి చంద్రయ్య, కందుకూరి సోమేష్, చందు, శ్రీను, అనిల్‌కుమార్, యాదగిరి, నరసింహ, నరేష్, సోమయ్య, దయాకర్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్ 20 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఆఫీసు నందు పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ ఈస్ట్ జోన్ ఇన్స్‌పెక్టర్ గౌని సురేష్ తెలిపారు. డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోస్టాఫీస్ ఖాతాలు, పోస్టాఫీస్ భీమా పథకాలపై ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టాఫీస్ ఖాతాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టాఫీస్ భీమా పథకంతో ఎన్నో లాభాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి-2 పన్నాల రమా మల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ శర్మ, సబ్ పోస్ట్ మాస్టర్ ఉమాశంకర్, మేల్ ఓవర్సిస్ అప్పయ్య, ఆంజనేయులు, బిపిఎంలు లింగయ్య, చంద్రయ్య, నరేష్‌గౌడ్,



శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకన్న, చైతన్య, అశోక్, గాలయ్య, కవిత, రమేష్, నాగరాజు, నవీన్, భాస్కర్, యాకుబ్, ప్రియాంక, దివ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

**శాలిగౌరారం 20 ప్రభాతవార్త**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని శాలిగౌరారం జడ్పిటిసి ఎర్ర రనీలా యాదగిరి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఆత్మీయ అభినందన సమావేశం మండల విద్యాధికారి మేక నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి ఎర్ర రనీలా యాదగిరి మాట్లాడుతూ సమాజ మార్పుకు పునాదులు ప్రభుత్వ పాఠశాలలని అటువంటి పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని అటువంటి వృత్తిలో కొనసాగుతున్నందుకు ప్రతి ఒక్కరు గర్వపడాలని తెలిపారు. దశాబ్ద కాలంగా ఈ మండలంలో పనిచేస్తూ



తల్లిదండ్రులు విద్యార్థులు ప్రజాప్రతినిధుల అభిమానాన్ని చూరగొని నేడు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై సన్మానం పొందుతున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ సుందరయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శ్రీను, రఫీ, సైదులు, వెంకటరమణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**తుంగతుర్తి 20 ప్రభాతవార్త**

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కొండగడుపుల శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీలలో ఉండబడిన 59 కులాలకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమాలు కొనసాగుతాయని 29 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ వర్గీకరణ అనేది దేశంలోనే ఇన్ని సంవత్సరాలు పట్టింది. సమాజంలో సామాజిక న్యాయం దిశగా



ఎమ్మార్పీఎస్ పోరాటం కొనసాగిస్తుందని తక్షణమే కేంద్ర ప్రభుత్వ వైఖరి మార్చుకొని ఎస్సీ వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పించి ఎస్సీలలో ఉండబడిన 59 కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు భాను, పోతరాజు మహేష్, మల్లేపాక మనోహర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కు దగ్గర జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22 తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం పెన్‌పహాడ్ మండలంలోని భక్తలాపురం, దర్మపురం, మహ్మదాపురం, సింగిరెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆదారపడి జీవిస్తున్నారని తాళ్ల ఎక్కి క్రమంలో ప్రమాదం జర ిగుతు న్నాయని చనిపోవడం కాళ్ల చేతులు విరగడం నడుము ప డిపోవడం జరుగుతున్నాయని గీత కార్మికులకు బైకులు ఇవ్వాలని, లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. అధిక సంఖ్యలో గీత కార్మికఉలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోడిశెట్టి సైదులు, అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, సొసైటీ అద్యక్షులు గుండు ఉప్పలయ్య, మచ్చ లింగయ్య, గునుగుంట్ల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎల్క సైదులు, దొంతగాని రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై అవగాహన

**నాగారం 20 ప్రభాతవార్త**



నాగారం మండల కేంద్రంలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకన్న మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి యువకులు చైన్స్ స్నాచర్లుగా మారుతున్నారని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి మహిళలపై అఘాయిత్యాలకు పూనుకుంటున్నారని అన్నారు. యువకులు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేశంలో శాంతి భద్రత నెలకొల్పాలని ఆదేశించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న, కానిస్టేబుళ్లు నాగరాజు, అప్సర్, లింగయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపిటిసి

**నూతనకల్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసి-2 పన్నాల రమా మల్లారెడ్డి బుధవారం వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, గణేష్, వీరన్న, సైదులు, మహేష్, నరేష్, రాజేష్, సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపిపి

**తుంగతుర్తి 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శారద నగర్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజలంతా సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, దేవాలయ చైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, భిక్షం, సాయి గణేష్ విగ్రహ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# రేపు మండల సర్వసభ్య సమావేశం

**త్రిపురారం,20సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 22ఉదయం 11గంటలకు ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ తెలిపారు.బుధవారం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి సభ్యులు,అన్ని శాఖల, మండలస్థాయి అధికారులు సకాలంలో విధిగా హాజరు కావాలని అన్నారు.ఆమె వెంట ఎంపిఓ దూపాటి భిక్షంరాజు, సీనియర్ అసిస్టెంట్ తాటికొండ శ్రీనివాస్, కలకొండ శివ,ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

వాతావరణంలోని మార్పుల కారణంగా ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు అస్కారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మండల జెడ్‌పీటీసీ మామిడి అనితా అంజయ్య సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నివాస ప్రాంతంలోనూ పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

# మానవత్వం చాటిన మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

## - చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

*మునుగోడు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



మునుగోడు మండలపరిధిలోని గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన కట్లకుంట సైదులు గత పదిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చికిత్స కొరకు రూ.లక్ష ఆర్థికసహాయంగా పంపించారు. అట్టి సహాయాన్ని గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఆపదలోఉన్న పేదకుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి మరో సారి రాజగోపాల్‌రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి యూత్ అధ్యక్షుడు బోల్లం మహేష్ యాదవ్, నాయకులు జంగిలి మహేష్, వరె సింహాద్రి, నవీన్, నరసింహ, పల్లెబోయిన అనిల్, వర్కాల రవిశంకర్, ఈర్ల రామకృష్ణ, కట్లకుంట సైదులు, కట్లకుంట్ల నరేష్, పగిల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలానికి చెందిన గంగాపురం సాయిగౌడ్ తండ్రి శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు మాదగోని జంగయ్యగౌడ్, ఎండి.రహీం షరీఫ్‌లు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బైకని నరేందర్, అంగోతు రాము నాయక్ తదితరులున్నారు.

# రాజకీయ ప్రమేయం లేకుండా పేదలకు సంక్షేమ పథకాలను అందించాలి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో గురువారం సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశం తడక మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి రాజకీయ జోక్యం లేకుండా పేదలకు సంక్షేమ పథకాలను అందించాలన్నారు. దళిత బంధు, గృహ లక్ష్మీ, ఆసరా పెన్షన్లు, బిసి, మైనార్టీ రుణాలను నిరంతరం కొనసాగించాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా సంఘాలు నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, మధు, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, జక్కిడి రాంరెడ్డి, అంజిరెడ్డి, బాలరాజు, శ్రీశైలం, యాదమ్మ, అంజయ్య తదితరులున్నారు.

# గోడ పత్రిక ఆవిష్కరణ

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



ఈ నెల 22న హైదాబాదులో జరుగనున్న కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, మండల వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ తాళ్ళు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది చనిపోవడం, అంగవైకల్యం కలగడం జరుగు తుందని, రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, ద్విచక్ర వాహనాలను అందించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సమస్యల పరిష్కరణకై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపడుతున్నా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంతటి సత్యనారాయణ, బొల్లు రవీందర్, దండు రవి, మాదగోని సైదులు, దండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు బాధ్యతతో గుర్తింపు పొందాలి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*




బాధ్యతతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని వెలిదండ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనకయ్య అన్నారు. మండలంలోని వెలిదండలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వెలిదండ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కెవి సత్యనారాయణను బుధవారం ఘనంగా సన్మానించారు. సమగ్ర వికాసం కోసం వివిధ స్థాయిలో కెవి చేసిన కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సివిరావు, వెంకటేశ్వర్‌రెడ్డి, బుచ్చారావు, కళావతి, సువర్ణ, రవీందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, చంద్రకళ, నాగలక్ష్మి, వీరారెడ్డి, నాగయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో గృహిణి ఆత్మహత్య

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌లో సరిగా వ్రాయలేదని, అర్హత పొందడానికి కావలసిన మార్కులు సాధించలేకపోతానేమో నని అపోహతో తీవ్ర మనసాపానికి గురైన గృహిణి ఆత్మ హత్యకు పాల్పడగా ఆమె మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన చిల్ల ఉమ భర్త చిల్లర సాయికుమార్ (24) ఈ నెల 15న వ్రాసిన టెట్ పరీక్షలో మార్కులు సాధించలేనేమోనని మనస్తాపం చెంది 18వ తేదీన గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను నల్లగొండలోని స్పందన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినదని, మృతురాలి తండ్రి పల్లగొర్ల ఆదినారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.




# అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

*చండూరు ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



అమరవీరుల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కస్తాల గ్రామంలో అమరుడు గంట పెద్ద రాములు స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆయన పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాములు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాములు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జల్లి పార్టీ కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, వెంకటేశ్వర్లు, గంట రమేష్, బరిగల వెంకటేష్, బండమీది వెంకన్న, సిహెచ్ ఊశయ్య, జెలా శ్రీను, కట్టా వెంకన్న, పల్లె శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బిసి మహిళ వాటా తేల్చాలి ...మేకల యాదయ్య యాదవ్

*చండూరు ,20సెప్టెంబర్,ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా బిల్లులో బిసి మహిళల వాటా తేల్చాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల యాదయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా బిల్లులో ఎస్సీ, ఎస్టీ మహిళలకు అసెంబ్లీ పార్లమెంటు స్థానాలలో రిజర్వేషన్ కల్పించినట్లే బిసి మహిళలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బిల్లుతో బిసి మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, అగ్రకులాలకు ఎక్కువ స్థానాలు దక్కుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు సీట్లు కేటాయించి, బిసి మహిళలకు న్యాయం చేయాని కోరారు. లేదంటే బిసిలంతా ఏకమై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల యాదవసంఘం అధ్యక్షుడు ఆవుల అశోక్ యాదవ్, ఉపాధ్యక్షుడు చొప్పరి రాజు, కదారి సైదులు, జాల వెంకన్న, నల్ల లింగయ్య, వరకాల సత్తయ్య నల్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త*

సుదీర్ఘకాలంగా అమలుకు నోచుకోని పెండింగ్‌లో ఉన్న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ యునివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం, సిపిసి ఎరియర్స్ వంట ఇవలు అంశాలు సుదర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న దృష్ట్యా వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్య అల్వాల రవి, డా॥అంజిరెడ్డి, డా॥సబీనా,



డా॥వై.ప్రశాంతి, డా॥మాధురి, డా॥మద్దిలేటి, డా॥ప్రవళిక, డా॥రామచంద్ర గౌడ్, డా॥శ్వేత తదితరులు పాల్గొన్నారు

# వేలిముద్ర వేయాల్సిందే..

- రేషన్‌కు ఈ-కెవైసికి సర్కార్ ఆదేశం
- ఈ-పాస్ యంత్రంతో కుటుంబ సభ్యుల వేలిముద్రల అప్‌డేట్
- అనర్హుల వివరాల తొలగింపునకు చర్యలు
- రేషన్ డీలర్ల ద్వారానే ప్రక్రియ అమలు
- జిల్లాలో 4,64,000ల రేషన్ కార్డులు



**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పంపిణీలో ఈ-కెవైసీ అమలుకు శ్రీకారం చుట్టింది. కార్డుదారుడితోపాటు కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కెవైసి సమర్పించాలని పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. కుటుంబసభ్యులందరు రేషన్ దుకాణాలకు వెళ్లి వేలిముద్ర వేసి ఈ-కెవైసి సమర్పిస్తేనే బియ్యం పంపిణీ చేయనున్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ కోటా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లబ్దిదారుల వేలి ముద్రలు సేకరించి ఈ-కెవైసి పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. డీలర్లు తమ పరిధిలోని కార్డుదారులకు సమాచారం అందించి ఒకేసారి కుటుంబసభ్యులంతా వచ్చి వేలిముద్రలు వేసుకొని ఈ-కెవైసి పునరుద్ధరించుకునేలా చూడాలని పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు వారం రోజులుగా రేషన్ దుకాణాలలో ఈ-కెవైసి ప్రక్రియ నడుస్తోంది.

### జిల్లాలో 991 రేషన్ దుకాణాలు..

నల్లగొండ జిల్లావ్యాప్తంగా 991 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 4,64,00 రేషన్ కార్డులున్నాయి. అందులో 35వేల అంత్యోదయ కార్డులు ఉన్నాయి. కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 6 కిలోల చొప్పున ప్రతినెల సుమారు 7,200 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే జిల్లాలోని కొన్ని కుటుంబాలకు చెందిన కార్డుల్లో మృతి చెందినవారు, వివాహాలైన వారి పేర్లు కూడా కొనసాగుతున్నాయి. ఈ-కెవైసి పునరుద్ధరణలో అసలైన లబ్దిదారులకు బియ్యం అందించేందుకు అనర్హుల వివరాలు తొలగించనున్నారు. చనిపోయినవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించనున్నారు. కెవైసి ప్రక్రియను జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలలో ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని పౌరసరఫరాలశాఖ అధికారులను ఆదేశించారు.

### ఈ కెవైసీ నమోదు ఇలా..

రేషన్‌కార్డు కలిగిన కుటుంబ యజమానితో పాటు కార్డులో ఉన్న కుటుంబ సభ్యులంతా సమీప చౌకధరల దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రంలో వేలి ముద్రలు వేయాలి. వేలిముద్ర వేయగానే రేషన్‌కార్డు నెంబర్‌తోపాటు సభ్యుల ఆధార్ నెంబర్ చూపిస్తుంది. వీటిని సరిచూసిన తర్వాత ఆకుపచ్చ రంగు వెలిగి సదరు సభ్యుల కెవైసి పునరుద్ధరణ జరుగుతుంది. ఒకవేళ ఈ-పాస్ యంత్రంలో ఎరుపురంగు వెలిగితే సదరు వినియోగదారుని రేషన్‌కార్డు, ఆధార్ సరిపోల్చలేమంటూ రిజక్ట్ సూచిస్తుంది. దీంతో ఒక యూనిట్ రేషన్ కార్డు నుంచి తొలగింపునకు గురవుతుంది. రేషన్ కార్డులో ఎంత మంది పేర్లు ఉంటాయో వారంతా చౌకధరల దుకాణానికి ఈ-కెవైసి కోసం ఒకేసారి వెళ్లాల్సి ఉంటుంది. ఒకవేళ ఒకరిద్దరు గైర్హాజరైతే వారు కుటుంబం నుంచి దూరం అయ్యారని గుర్తిస్తూ అందుబాటులో ఉన్న వ్యక్తుల ఈ-కెవైసిని పరిశీలిస్తారు. ఈ ప్రక్రియలో గైర్హాజరైన యూనిట్ల వివరాలు ఈ-పాస్ యంత్రంలో నమోదై ఉంటాయి. తర్వాత యూనిట్లను తొలగిస్తారు.

### ఆధార్‌కార్డు అప్‌డేట్ అయితేనే...

లబ్దిదారుని ఆధార్‌కార్డు అప్‌డేట్ పూర్తయితేనే కార్డులో పేరు కొనసాగుతుంది. లేనిపక్షంలో కార్డు నుంచి లబ్దిదారుని పేరు తొలగించనున్నారు. కెవైసి పునరుద్ధరణకు పౌరసరఫరాల శాఖ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే రేషన్ డీలర్లకు కెవైసి పునరుద్ధరణ గురించి ఈ-పాస్ యంత్రంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. కెవైసి పునరుద్ధరణకు రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంపై వేలిముద్ర సమర్పించాలి. ఈ-పాస్ యంత్రాలలో ఈ -కెవైసి అనే కొత్త అప్లికేషన్‌ను అందుబాటులో ఉంచారు. లబ్దిదారు రేషన్ దుకాణానికి కార్డు నెంబర్, ఆధార్ నెంబర్ సమర్పించాలి. ఈ ప్రక్రియలో అర్హులైన వారిపేర్లు కార్డులో ఉంచి కెవైసి సమర్పించని వారి పేర్లు తొలగించనున్నారు. కొంత మంది వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇళ్లకే పరిమితమైన నేపథ్యంలో అలాంటి వారి కోసం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కెవైసి ప్రక్రియ పూర్తయితే కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్తవారి పేర్ల నమోదుకు అవకాశం లభిస్తుంది.

### డీలర్లకు తలనొప్పే...

రేషన్ కార్డుకు ఈ-కెవైసి అనుసంధానం రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారనుంది. రేషన్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరి వేలిముద్ర సేకరించాలంటే ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఒక్కో దుకాణం పరిధిలో 400 నుంచి 600 వరకు రేషన్ కార్డులున్నాయి. అయితే ఒక్కో కార్డులో ఒకరి నుంచి ఎనిమిది వరకు కూడా కుటుంబ సభ్యులున్నారు. వీరందరి వేలిముద్రలు సేకరించాలంటే డీలర్లపై అదనపు భారం పడనుంది.

డీలర్లకు అదనపు భారమే..

**- వైద్యుల సత్యనారాయణ, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నల్లగొండ జిల్లా**

రేషన్‌కార్డులకు ఈ-కెవైసి అనుసంధానం చేయడం డీలర్లకు అదనపు భారంగా మారుతుంది. ఒకవైపు రేషన్ సరుకులు పంపిణీ చేస్తూనే మరోవైపు ఈ- కెవైసి ప్రక్రియ పూర్తి చేయాల్సి వస్తోంది. ఒకే సమయంలో రెండు పనులు చేయడం కష్టతరంగా మారుతుంది. ఈ- కెవైసి ప్రక్రియకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి.

### కార్డులో పేరుంటేనే ఈ-కెవైసి నమోదు చేసుకోవాలి...

**- వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి**



పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. రేషన్ లబ్దిదారులు చౌకధరల దుకాణాలలోనే ఈ-కెవైసి చేయించుకోవాలి. కార్డుదారుల వివరాలను అప్‌డేట్ చేసేందుకు చివరితేది అంటూ ఏమీ లేదు. చౌకబియ్యం సరఫరా నిలిచిపోకుండా ఉండాలంటే కార్డులో పేర్లున్న వారంతా ఈ-కెవైసి నమోదు చేసుకోవాలి.

---

## రైతు నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

మృతి చెందిన మహిళ



**నాగారం 20 ప్రభాతవార్త :** పంట పొలాన్ని కోతులు నాశనం చేస్తున్నాయని పొలం చుట్టూ బైండింగ్ వైర్‌కు కరెంట్ కలెక్షన్ ఇచ్చి రక్షణగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ తీగలు తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరుగు యశోద(50) మంగళవారం తన పాడి గేదెకు గడ్డి కోసుకరావడం కోసం మధ్యాహ్నం దాదాపు రెండున్నర గంటల సమయంలో ఊరి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లగా మామిడాల సత్యనారాయణ పొలాన్ని కౌలుకు చేస్తున్న రైతు మోదాల లింగయ్య పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి గ్రామంలో ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో గడ్డి కోయడానికి వెళ్తున్న యశోదకు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గతంలో ఈయన ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల వల్ల కోళ్లు, కుక్కలు చనిపోయిన గత వారం రోజులుగా ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పొలానికి రక్షణగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినప్పుడు ఆ విషయాన్ని స్థానిక సర్పంచ్‌కు తెలియజేసి ఊరిలో టమక వేయించాలి. కానీ ఆ రైతు ఇలాంటి చర్యలు ఏమి తీసుకోకపోవడంతో నిండు ప్రాణం బలైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పొలం మధ్యలో నుండి బయటకు తీయడానికి ప్రయత్నించగా విద్యుత్ ఇంకా సరఫరా అవుతుందని తెలుసుకొని జాగ్రత్త పడి కరెంట్ సిబ్బంది సహాయంతో కరెంట్‌ను బంద్ చేయించి మృతదేహాన్ని పొలం నుండి బయటకు తీశారు. బుధవారం సదర్ రైతును నష్టపరిహారం చెల్లించాలని అడగగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు జనగాం సూర్యాపేట రహదారిపై ధర్నా నిర్వహించారు. ఎస్ఐ ముత్తయ్య ధర్నా స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మృతురాలికి ముగ్గురు కొడుకులు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ముగ్గురు కూతుళ్లకు పెళ్లిళ్లయ్యాయి. మృతురాలి పెద్ద కొడుకు ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

---



## తస్మాత్ జాగ్రత్త ..?

### ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం అటకెక్కుతుంది..

- ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ కరువు
- నిరంతర తనిఖీలు లేక విచ్చలవిడిగా కల్తీలు
- రోడ్లపైకి విడిచే రసాయనాల పొగతో ప్రజలకు అస్వస్థత

**మునుగోడు సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఫాస్ట్‌ఫుడ్ భోజనం పొట్టకు చేటు..! పొగలు కక్కే చికెన్ ముక్కలు, పిజ్జాలు, బర్గర్లు నోరూరిస్తుంటే .. ఇంటి భోజనంతో సరిపెట్టుకోవడం ఎవరితరం.? అయితే ఇలాంటి ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం కూడా అంతే ఫాస్ట్‌గా అటకెక్కుతుందని తస్మాత్ జాగ్రత్త అని వైద్యులు అంటున్నారు. ఉప్పు, పప్పు, పాలు, పిండి, చికెన్.. కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుంది ప్రస్తుత పరిస్థితి. కాసులకక్కుర్తితో కొందరు వ్యాపారులు చేస్తున్న కల్తీతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. నకిలీ, కల్తీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలంగా లేక కొంతమంది వ్యాపారులు యధేచ్ఛగా చేస్తున్న కల్తీల వలన ఎన్నో ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. ఆహార పదార్థాల కల్తీలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పట్టణాలలోనే కాకుండా గ్రామాలలోకూడా విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల యజమానుల నిర్వాకంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలకేంద్రంలో, ప్రధాన కూడళ్లలో, జనావాసాలు ఉండే ప్రదేశాలలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎల్ ఆకారంలో ఉండే ఒక పొగగొట్టాన్ని ప్రధాన రోడ్డువైపు మళ్లించారు. ఫాస్ట్‌ఫుడ్‌లో వాడే వివిధ రకాలైన రసాయన పదార్థాలు, పానీయాలను ఒక పాత్రలో పోసి వేడి చేయడం ద్వారా వెలువడే దట్టమైన ఆవిరి పొగను రోడ్లపైకి వదలడం వలన చుట్టుపక్కల ఉండే ప్రజలకు శ్వాస అందక అస్వస్థతకు గురవుతున్నారని పలువురు ఫుడ్ పర్యవేక్షణ అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు నిరంతరం తనిఖీలు నిర్వహించకపోతే కల్తీ ఫుడ్ తిని ప్రజలు అనారోగ్యానికి పాల్పడే పరిస్థితి దాపురిస్తుందని ప్రజలుమనోవేదన చెందుతున్నారు. తేలికగా జీర్ణమై శోషణ చెంది శక్తిని అందించే ఆరోగ్యకరమైన పౌష్టికాహారం, ఇంటిలో వంట అలాంటిదే... మేలు రకం వంట నూనెలు, తాజా కూరగాయలు, శుభ్రమైన వంటగదిలో వండిన వంటకాలు ఆరోగ్యకరమైనవి. కానీ హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో పరిస్తితి ఇందుకు విరుద్ధం. పదే పదే ఒకే నూనెలో వేయించడం, నిల్వ చేసిన కూరగాయలు, మాంసం వాడటం, కృత్రిమ రుచులు జోడించడం, ఫ్రాన్సెస్‌ఫుడ్ వాడకం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. అలాగే ఛీజ్, బటర్, మయోనీస్, కెచప్స్, సోయాసాస్, అజినమోటోలాంటి రుచిని పెంచే పదార్థాలు వాడడం, చక్కెర ఎక్కువగా ఉండే శీతల పానీయాలను ఆహారానికి జత చేయడం ఫాస్ట్‌ఫుడ్‌లో భాగం. ఇవన్నీ ఆరోగ్యానికి, మరీ ముఖ్యంగా జీర్ణ వ్యవస్థకు చేటు చేసేవే. ఇలాంటి ఆహారంతో పలు రకాల జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. పొట్ట ఉబ్బరం, నొప్పి, విరోచనాలు, వాంతులు ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడన్ని సమస్యలు. అయితే ఇవన్నీ ఏదో ఒక సందర్భంలో ప్రతి ఒక్కరినీ వేధించేవే అయినా,..నిర్లక్ష్యం చేస్తే తిరిగి సరి దిద్దలేనిశాశ్వత సమస్యగా మిగిలిపోయేప్రమాదం ఉంది. కాబట్టి జీర్ణ సంబంధ సమస్యలపై ఓ కన్నేసి ఉంచాలని వైద్యులు సూచిస్తున్నారు.

### మానవ హక్కుల మండలి రాష్ట్ర వైస్ చైర్మన్ మాదగోని నరేందర్‌గౌడ్ ...



ఆహార కల్తీ నివారణే లక్ష్యంగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ నిర్వహించాలి. కల్తీలకు పాల్పడిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, హోటళ్లలో యజమానుల పైచర్యలు చేపట్టకపోతే కల్తీ ఆహారం తిన్న ప్రతి ఒక్కరిలో ఊబకాయ సమస్యలకు అజ్యం పోసిన వారవుతారని అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.